ANDHRA JYOTI, Vijayawada. Regd No. 575. ★★★ Telephone: 1548.

చందారేట్లు

	సంవత్సరానికి	షణ్మాసానికి
	రూ. న్యా.	రూ. న్యా.
సంవత్సరానికి	28.00	31.00
ఆరు మాసాలకు	14.00	15.50
మూడు మాసాలకు	7.00	7.90
ఒక మాసానికి	2.40	2.65

మేనేజింగ్ డైరెక్టర్.
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

120366

ప్రాసెస్ బ్లాకులు
ఆటోస్, లైన్ బ్లాకులు
సకాలంలో చేయివ్వగలము
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2

సంపుటి 4 :: సంచిక 34 | విజయవాడ, ఆగస్టు 3, 1963 శనివారం | 6 పేజీలు :: 7 నయాపైసలు

"కాంగ్రెస్‌వాదులు విభేదాలను తామే పరిష్కరించుకొనాలి"

అది సాధ్యంకానప్పుడు అంతిమ నిర్ణయాన్ని అధ్యక్షునికి విడిచిపెట్టాలని కేంద్ర పార్లమెంటరీ బోర్డు సూచన

7 వ తేదీన లెజిస్లేచర్ పార్టీ సమావేశం జరపరాదని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ గుప్తాకు ఆదేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 2—

కాంగ్రెస్‌వాదులు తమలోగల విభేదాలను తామే పరిష్కరించుకొనడానికి యత్నించాలనీ, అది సాధ్యంకానప్పుడు అంతిమ నిర్ణయాన్ని అధ్యక్షునికి విడిచిపెట్టాలనీ కేంద్ర పార్లమెంటరీ బోర్డు నేడు సూచించింది.

ఈనెల ఏడవ తేదీన జరగవలసివున్న ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సమావేశాన్ని రద్దుచేయాలని రాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ సి. బి. గుప్తాను కాంగ్రెస్ కేంద్ర పార్లమెంటరీ బోర్డు ఆదేశించింది.

ఈ నెల 18 వ తేదీకి ఏర్పాటైన ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సమావేశాన్ని రద్దు చేయాలని పి. సి. సి అధ్యక్షుడు శ్రీ ఎ. పి. జైన్‌ను కూడా పార్లమెంటరీ బోర్డు ఆదేశించింది.

అరు రాష్ట్రాలలో కాంగ్రెస్ వాదుల మధ్య విభేదాలను గురించి చర్చించడానికై పార్లమెంటరీ బోర్డు నేటి ఉదయం రెండు గంటల సేపు సమావేశమైనది.

కాంగ్రెస్ వాదులు తమలో తాము విభేదాలను పరిష్కరించుకొనలాకపోయినప్పుడు కాంగ్రెస్ అధ్యక్షునికి ఆ విషయాన్ని నివేదించాలనీ, కాంగ్రెస్ అధ్యక్షులు ఉభయ పక్షం వాదాన్ని విని తుది నిర్ణయం తీసికొనాలనీ ఈ సమావేశం ఆదేశించింది.

ఈ ఆదేశాన్ని అమలు జరపని వారిపై తీవ్ర చర్య తీసికొనాలన్న అభిప్రాయాన్ని పార్లమెంటరీ బోర్డు వ్యక్తంచేసింది.

కాంగ్రెస్ పార్టీలో అంతర్విభేదాలవల్ల పార్లమెంటరీ బోర్డు తన తీర్మానంలో అందోళనను వ్యక్తంచేస్తూ ఇటీవల ఈ విభేదాలు ఎక్కువవుతున్నవని పేర్కొన్నది.

చిన్న విషయంలోనైనా, పెద్దవిషయంలోనైనా బహిరంగంగా వివాదాలకు తలపడడాన్ని పార్లమెంటరీబోర్డు కాంగ్రెస్‌వాదులందరికీ విజ్ఞప్తి చేసింది.

మరొక తీర్మానంలో కాంగ్రెస్ వాదులు కాంగ్రెస్ ప్రాథమిక విధానాలను విమర్శించడంవల్ల వివాదాన్ని వెలిబుచ్చుతూ అలాంటి విమర్శను క్రమశిక్షణారాహిత్యంగా భావించవలసి వస్తుందని హెచ్చరించింది.

1951వ సంవత్సరం ఏప్రిల్ ఎనిమిదవ తేదీన వర్కింగ్ కమిటీ ఆమోదించిన తీర్మానాన్ని, 1955 లో అవడి కాంగ్రెస్‌లో ఆమోదించిన తీర్మానాన్ని పార్లమెంటరీ బోర్డు ఉదహరిస్తూ ఈ రెండు తీర్మానాలను ఉల్లంఘించడాన్ని క్రమశిక్షణారాహిత్యంగా భావించి తీవ్రచర్యలు గైకొనవలగలవని పేర్కొన్నది.

ఈ తీర్మానాల దృష్ట్యా కాంగ్రెస్ వాదులకు సంబంధించిన వివిధ కేసులను పరిశీలించి తగు నిర్ణయాలు చేయడానికి ఎ. ఐ. సి. సి. కి పార్లమెంటరీ బోర్డు అధికారమిచ్చింది.

1951 వ సంవత్సరంలో ఆమోదించిన తీర్మానంలో పార్టీలో క్రమశిక్షణను కాపాడడాన్నిగురించి వున్నది.

కాంగ్రెస్ సంస్థను పునీతంగా వుంచడానికి అవసరమైన చర్యలను తీసుకొనాలని అవడి తీర్మానం వర్కింగ్ కమిటీని ఆదేశించింది.

రాజస్థాన్‌నుంచి రాజ్యసభకు జరగనున్న ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థిగా శ్రీమతి శారదా భార్గవను పార్లమెంటరీ బోర్డు నిర్ణయించింది.

శ్రీ జయనారాయణ వ్యాస్ మృతి కారణంగా ఈ ఖాళీ ఏర్పడింది.

నేటి పార్లమెంటరీబోర్డుసమావేశం వివరాలను కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు శ్రీ కె. కె. షా, శ్రీ దంగిలిలు పత్రికల వారికి తెలిపారు.

పత్రికా ప్రతినిధులు వారిని ముఖ్యంగా ఉత్తర ప్రదేశ్ వ్యవహారాలపై పెక్కు ప్రశ్నలు వేశారు.

లెజిస్లేచర్ పార్టీ, పి. సి. సి ల సమావేశాలను రద్దు చేసినందువల్ల యు. పి. పార్టీలోని విభేదాలు పరిష్కారం కాగలవని పార్లమెంటరీ బోర్డు భావించిందా అని పత్రికా ప్రతినిధులు ప్రశ్నించగా కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ షా సమాధానమిస్తూ తాను నిర్దిష్టమైన ప్రకటన ఏదీ చేయబోవడం లేదన్నారు.

కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రతికూల పక్షం వారితో చర్చించి నిర్ణయం తీసికొనగలరని ఆయన చెబుతూ మంచి జరగగలదని ఆశిస్తున్నామన్నారు.

మరొక ప్రశ్నకు శ్రీ షా జవాబు యిస్తూ ఉత్తర ప్రదేశ్ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సమావేశాన్ని, పి. సి. సి. సమావేశాన్ని రద్దు చేయడాన్నిబట్టి అక్కడ లెజిస్లేచర్ పార్టీకి ఎవరు నాయకులుగా వుండాలన్న విషయంలో అధిష్ఠానవర్గం పూర్తి బాధ్యత వహించడానికి సిద్ధంగా వున్నట్టు విదితమైనదన్నారు.

ఆ సమావేశాలు పార్టీ శ్రేయస్సుకు అనుగుణంకావని పార్లమెంటరీ బోర్డు అభిప్రాయపడినట్టు చెప్పారు.

యు. పి. కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సమావేశం రద్దు

లక్నో, ఆగస్టు 2— ముఖ్య మంత్రి శ్రీ సి. బి. గుప్తాపై విశ్వాస ప్రకటన విషయాన్ని పరిశీలించడానికి ఆగస్టు ఏడవ తేదీన ఏర్పాటైన ఉత్తర ప్రదేశ్ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సమావేశం రద్దు అయినట్టు పార్టీ కార్యదర్శి నేడు ప్రకటించారు.

క్విలన్‌లో మహమ్మద్ ప్రవక్త జన్మదినోత్సవాలకు మూడవ తేదీన కేరళ గవర్నర్ శ్రీ వి. వి. గిరి ప్రారంభోత్సవం చేస్తారు.

లోకసభ స్పీకర్ సర్దార్ హుకుంసింగ్ నాయకత్వాన అమెరికా పర్యటనకు వెళ్ళిన భారత పార్లమెంటరీ ప్రతినిధివర్గం వైట్‌హౌస్‌లో ప్రెసిడెంట్ కెనెడీని కలుసుకొన్నప్పటి చిత్రం

"మఫిలిండో" సమాఖ్య

విర్మాణం విషయమై ఇండొనీసియా, ఫిలిప్పీన్స్, మలయాల మధ్య ఒడంబడిక

బోర్నియోలో రిఫరెండం జరపడానికి తాను అంగీకరించినట్టు ఉథాంట్ లేఖ

మనిలా, ఆగస్టు 2—

మలయా, ఫిలిప్పీన్స్, ఇండోనీసియాలతో "మఫిలిండో" సమాఖ్యను ఏర్పాటు చేయడానికి ఆ మూడు దేశాల విదేశాంగ మంత్రుల మధ్య నిన్న ఇక్కడ ఒప్పందం కుదిరింది.

"మనిలా ప్రకటనకు" సంబంధించిన ముసాయిదా తీర్మానాన్ని మూడు దేశాల విదేశాంగ మంత్రులు రూపొందించారని ఫిలిప్పీన్స్ విదేశాంగ మంత్రి శ్రీ సాల్వడార్ లోపెజ్ నిన్న రాత్రి ఇక్కడ ప్రకటించారు. ఈ తీర్మానాన్ని నేడిక్కడ సమావేశం కానున్న ఫిలిప్పీన్స్, మలయా, ఇండొనీసియాల అధినేతలు అంగీకరించవలసి వున్నదని చెప్పారు.

మూడు రాజ్యాలు అనుసరించవలసిన విధానాలపై మనిలా తీర్మానం సూత్రీకరిస్తున్నదని అన్నారు.

మూడు రాజ్యాల అధినేతల నిర్ణయాలు ఉమ్మడి ఐక్యరాజ్యాల ప్రాతినిధికపై "మఫిలిండో" సమాఖ్య విర్మాణానికి సంబంధించిన అంశాలు ఈ తీర్మానంలో కలవని శ్రీ లాపెజ్ పేర్కొన్నారు.

మఫిలిండో సమాఖ్యను ఏర్పాటు చేయాలని ఫిలిప్పీన్స్ ప్రతిపాదించింది.

మలేసియా సమాఖ్యలో చేరడానికి ఉత్తరబోర్నియో, సారవాక్ ద్వీపాల ప్రజలు అభిప్రాయాన్ని కూడా సేకరించాలన్న మూడు దేశాల అధినేతల అభ్యర్థనను అంగీకరించినట్టు సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ శీఘ్రాగ్ర సమావేశానికి సమాధానం పంపినట్టు అధికార పూర్వకంగా నిన్న ఇక్కడ తెలియవచ్చింది.

ఉథాంట్ సమాధానాన్ని పురస్కరించుకుని మలేసియా సమస్యపై మూడు దేశాల విదేశాంగ మంత్రులు తిరిగి చర్చించగలరని సమ్మతంగా తెలుస్తున్నది.

ఎవరికివారు తమ మాటపై కట్టుబడివున్న పక్షంలో శీఘ్రాగ్ర సభ సంతృప్తికరంగా సమాప్తం కాగలదని మలయా ప్రధాని టుంకు అబ్దుల్ రహమాన్ చెప్పారు.

ఇప్పటివరకు చర్చలు సత్రమంగానే జరిగినవని అన్నారు

మలేసియా సమస్యలో బ్రిటన్ జోక్యం లేదని ఫిలిప్పీన్స్ విదేశాంగ మంత్రి శ్రీ లాపెజ్ స్పష్టీకరించారు.

ఉత్తర బోర్నియోకు స్వయం నిర్ణయాధికారం: ఉథాంట్ లేఖ

మలేసియా సమాఖ్యలో చేరే విషయంలో ఉత్తర బోర్నియో, సారవాక్ ద్వీపాల ప్రజలకు స్వయం నిర్ణయాధికార హక్కును ఇవ్వడానికి తాను అంగీకరించినట్టు సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ మలేసియా శీఘ్రాగ్రసభకు రహస్య లేఖను పంపినట్టు తెలియవచ్చింది.

మనిలా త్రైపాక్షిక శీఘ్రాగ్ర సమావేశానికి ఉథాంట్ దూతగా హాజరైన శ్రీ అల్‌ఫ్రెడ్ మెరంజీ ఈ లేఖను ఫిలిప్పీన్స్ విదేశాంగ మంత్రి శ్రీ సాల్వడార్ లాపెజ్‌కు అందజేశారు.

ఉథాంట్ సమాధానంగల లేఖను నేడిక్కడ జరిగే మూడు దేశాల విదేశాంగ మంత్రుల సమావేశంలో చర్చించగలరని శ్రీ మెకంజీ చెప్పారు.

బోర్నియోలో రిఫరెండమ్ జరువనిదే మలేసియా సమాఖ్య విర్మాణాన్ని తాము సుతరామూ అంగీకరించ బోమని ఇండొనీసియా నిన్నటి విదేశాంగ మంత్రుల సమావేశంలో పునరుద్ఘాటించింది.

ఉత్తరబోర్నియో, సారవాక్ ద్వీపాలు మలేసియాలో చేరగోరే విషయమై అక్కడ రిఫరెండం జరపడమే సముచితమైనదనీ తాను కూడా భావిస్తున్నానని తెలుపుతూ ఈ క్రింది సమస్యలను కూడా ఉథాంట్ తన లేఖలో పేర్కొన్నారు.

(1) రిఫరెండం జరపడానికి కనీసం అరువారాలు పట్టగలదని, సమితి ప్రత్యేక సమావేశం అనుమతి ఉన్నప్పుడే తాను ఉత్తర్వు చేయగలనని ఉథాంట్ తెలియజేశారు. లేనిపక్షంలో ఐక్యరాజ్యసమితి సెప్టెంబరు సమావేశం వరకు వేచివుండవలసి వస్తుందని తెలిపారు.

(2) రిఫెరండం నిర్వహించడానికి 4 లక్షల డాలర్లు అర్థుకాగలదు ఇందు

(మిగతా 2 వ పేజీలో)

కృష్ణా, గోదావరి జలాల సమస్య ముగియలేదట- శ్రీ నిజలింగప్ప ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఆగస్టు 2—

కృష్ణా, గోదావరి నదీజలాల కేటాయింపుపై తుది నిర్ణయం జరగలేదని, అందువల్ల ఆ సమస్య ముగియ లేదని మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప నేడిక్కడ ఇంటర్వ్యూలో చెప్పారు.

ఈ నదులలో అన్నితంగా ఎంత నీరు వుగలదో గుర్తించి కమిషన్ నిర్ణయించ లేదని, వివిధ స్థలాలలో ప్రవాహాన్ని పరిశీలించాలని అది సిఫారసు చేసినదని ఆయన అన్నారు.

ఈ జలాల కేటాయింపు అన్నితమైన పద్ధతిలో జరగాలని మైసూరు కోరుతున్నదని, లేకపోతే రాష్ట్రాలు తమ ప్రాతిపదికలను విస్తరించుకొనడంలో కొత్త సమస్యలు తలఎత్తగలవని నిజలింగప్ప అన్నారు.

కృష్ణా నదీజలాలను మహారాష్ట్ర ప్రభుత్వం విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి వినియోగించడంవల్ల తమ ప్రాతికూల్యాన్ని శ్రీ నిజలింగప్ప పురస్కరించారు.

సారాపతి, కనిపిడి ప్రాజెక్టుల నిర్మాణం పూర్తిఅయిన తర్వాత తాము మహారాష్ట్రకు విద్యుచ్ఛక్తిని అందజేయగలమని ఆయన అన్నారు.

రివర్ బోర్డులు, విద్యుచ్ఛక్తి గ్రిడ్‌ల ఏర్పాటును నిజలింగప్ప బలపరచారు.

అయితే తమకు ఇంకా విద్యుచ్ఛక్తి గ్రిడ్ ఏర్పాటుకు ఇంకా తాము అంగీకారాన్ని తెలుపలేదన్నారు.

కోయిన గనులను మూసివేయాలని సంకల్పించినందున దాంలో పనిచేసే 22 వేల మంది భవిష్యత్తు తమకిప్పుడు ముఖ్య సమస్య అని ఆయన పేర్కొన్నారు.

కృష్ణా జిల్లా కాంగ్రెసు ఎ. ఆర్. వో. ల జాబితా

తనకు అందజేయవలసిందిగా జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్ సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, ఆగస్టు 2— కాంగ్రెసు పక్ష ఎన్నికల నిర్వహణలో కృష్ణా జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్‌గా నియుక్తులైన శ్రీ నూరత్ సింగ్ నేడు హైదరాబాద్‌నుంచి ఇక్కడకు వచ్చారు.

కృష్ణా జిల్లాలో అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ల జాబితాను తనకు సమర్పించవలసిందిగా శ్రీ సింగ్ డి. సి. సి కార్యవర్గాన్ని కోరుతూ వారి నియామకం విషయంలో తాను ప్రదేశ్ రిటర్నింగ్ ఆఫీసర్‌తో చర్చించి తుది నిర్ణయం చేస్తానని తెలియజేశారు.

ఎ. ఆర్. వోల నియామకం, ఎన్నికల నిర్వహణ విషయంలో తనతో సహకరించాలని కూడా ఆయన అభ్యర్థించారు.

డి. సి. సి. కార్యవర్గం సమావేశానికి శ్రీ మరుపిళ్ళ పట్టి అధ్యక్షత వహించారు. మొత్తం 15 మందికి పది మంది సమావేశానికి హాజరయ్యారు.

జిల్లాలోని అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ల జాబితాను రూపొందించి సమర్పించడానికి ఎన్నికల నిర్వహణలో జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్‌తో సహకరించడానికి జిల్లా కాంగ్రెస్

(మిగతా 2 వ పేజీలో)

ప్రమాద హేతువుగా పరిణమించిన చైనా

ఆసియాలో అది ఎక్కడ చిచ్చు రగిల్చినా, గట్టి చర్యలు తప్పక తీసుకొనగలమని ప్రెసిడెంట్ కెనెడీ ఉద్ఘాటన

ఇండియా సరిహద్దులో తన సేనలను సమీకరించడంలో పెకింగ్ పన్నాగమేమిటో ఇప్పుడే తాము నిర్ణయించజాలమని వివరణ

వాషింగ్టన్, ఆగస్టు 2—

ఇండియా ఉత్తర సరిహద్దులలో చైనా సేనలను సమీకరించడంలో, దక్షిణ కొరియా సరిహద్దు ప్రాంతంలో ఇటీవలి సంఘటనలను ప్రేరేపించడంలో పెకింగ్ ప్రభుత్వం ఉద్దేశమేమిటో ఇప్పుడే ఇదమిద్ధంగా నిర్ణయించలేమని ప్రెసిడెంట్ కెనెడీ చెప్పారు.

ప్రెసిడెంట్ కెనెడీ నిన్న ఇక్కడ జరిపిన పత్రికా గోష్ఠిలో పై విధంగా చెప్పారు.

దూరప్రాచ్యంలో కమ్యూనిస్టు చైనా తిరిగి చిచ్చు రగల్కొల్పిన పక్షంలో అమెరికా గట్టి చర్యలు తీసుకొనక తప్పదని ఆయన ఉద్ఘాటించారు.

ఇండియా ఉత్తర సరిహద్దులలో చైనీస్ దళాల సమీకరణవల్ల, దక్షిణ కొరియా సరిహద్దు ప్రాంతంలో ఉత్తర కొరియన్ కమ్యూనిస్టు దళాలకు అమెరికా దళాలకు మధ్య ఇటీవల తలెత్తిన సంఘర్షణల కారణంగాను ఆసియాలో పరిస్థితి విషమించగల ప్రమాద మున్నదా? అని విలేకరులు ప్రశ్నించగా కెనెడీ సమాధానమిస్తూ పై విధంగా తెలియజేశారు.

ఇండియా సరిహద్దులో చైనా సేనల సమీకరణ ప్రమాదహేతువు

ఇండియా ఉత్తర సరిహద్దులో చైనీస్ దళాల కేంద్రీకరణ అత్యంత ప్రమాద హేతువని చెబుతూ ఆసియాలో అనేక సంవత్సరాలుగా తాము క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్నామని ఆయన తెలిపారు.

అమెరికా అనేక ఒడంబడికలకు తుదుర్చుకున్నదని, వాటిని శిష్టక అనుసరిస్తుందని కెనెడీ స్పష్టం చేశారు.

ప్రత్యక్ష యుద్ధానికి దారితీసే సంఘర్షణ మీదీ ఆసియాలో సంభవించరాదని అమెరికా ఆశిస్తున్నదన్నారు.

1970 నాటికి కమ్యూనిస్టు చైనా ప్రపంచశాంతికి ప్రమాద హేతువు కాగలదని అని నేటి అంతర్జాతీయ రాజకీయాలలో "ఉపద్రవకరమైన" విధానాలను అనుసరిస్తున్నదని ఆయన చెప్పారు.

చైనా 18 సంవత్సరాలలో సర్వసమృద్ధమైన అణ్వస్త్ర దేశంగా రూపొందగలదన్న అధికార అంచనాలను గురించి, చైనా ప్రమాదం హెచ్చుగలదన్న భావాన్ని గురించి వ్యాఖ్యానించ వలసిందని కోరగా కెనెడీ సమాధానమిస్తూ చైనాలో ప్రస్తుతం 70 కోట్ల జనాభా వున్నదని ఈ సంఖ్య ఏటా 14 నుంచి 15 మిలియన్‌ల మేరకు హెచ్చుతున్నదని చెప్పారు.

కమ్యూనిస్టు చైనా స్టాలిన్ వంటి నాయకత్వంలోను వున్నదని, పైగా దాని చుట్టు ఇండియా మినహాయించి అన్నీ చిన్న రాజ్యాలే వున్నవని. ఆ దేశాలు కూడా అనేక సాంఘిక, రాజకీయ సమస్యలతో సతమతమవుతున్నవని ప్రెసిడెంట్ కెనెడీ వాక్రుచ్చారు.

ఈ పరిస్థితి క్లిష్టమైనదిగానే మనం గుర్తించాలన్నారు.

కమ్యూనిజాన్ని వ్యాప్తం చేయడానికి సమరయుద్ధం అవసరమని చైనా కమ్యూనిస్టు నాయకులు ప్రచారం చేస్తున్నారని చెప్పారు. ఈ సిద్ధాంతం ప్రమాదకరమైనదిగా తాము భావిస్తున్నామన్నారు.

చైనా మరికొన్ని సంవత్సరాలకైనా అణ్వస్త్ర దేశంగా రూపొందవచ్చునని, అందుచేత రామన్న అమెరికా అధ్యక్షుల మరింత శ్రేష్ఠ పరిస్థితులను ఎదుర్కొనకుండా ప్రమాదాన్ని తగ్గించడానికి ఇప్పుడే తగు చర్యలు గైకొనగలమని ఆయన వివరించారు.

రెండవ ప్రపంచయుద్ధం తర్వాత చైనాకు అత్యంత ప్రమాదకారిగా పరిణమించినదని కెనెడీ తెలియజేశారు.

అణ్వస్త్ర రహస్యాలను తెలుసుకొనడంలో ప్రాన్సుకో కలవడానికి అమెరికా అంగీకరించవచ్చునని, ప్రస్తుతం బ్రిటన్ విషయంలో ఈ విధానాన్నే అనుసరిస్తున్నామని, ఈ చర్య అణ్వస్త్ర పరీక్షలను ప్రాన్సు నిలిపివేయడానికి తోడ్పడగలదని ఆయన నిశ్చయించారు.

మాస్కో ఒప్పందాన్ని అమెరికా సెనేట్ బలపరచగలదని కెనెడీ తెలియజేశారు.

ఈ ఒప్పందాన్ని బలపరచకపోవడం పెద్ద పొరపాటు కాగలదని ఆయన అన్నారు.

మాస్కో ఒప్పందం అమెరికా భద్రతను పరిరక్షించగలదని-దాని ఫలితాలు వాస్తవ రూపాన్ని ధరించక పోయినప్పటికి - ప్రతి ఒక్కరు ఆకాంక్షిస్తున్న ప్రపంచ శాంతి చేకూరగలదని తాను ఆశిస్తున్నానన్నారు.

ఈ సమయంలో ప్రాక్పశ్చిమ రాజ్యాల మధ్య శీఘ్రాగ్ర సమావేశం జరిపినందువల్ల ఆశించిన ప్రయోజనాలు సిద్ధించవని తాను భావిస్తున్నానన్నారు.

గోషామహల్ స్త్రీ అపహరణ కేసు

ముద్దాయిలకు ఒక్కొక్కరికి అయిదేండ్ల వంతున జైలు శిక్ష

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, గస్టు 2 — గత మార్చి 18 వ తేదీన వివాహిత అయిన ఒక స్త్రీని అపహరించిన నేరానికి రామచంద్ర సింగ్ అనే భూస్వామి మరొక నలుగురు ముద్దాయిలకు ఒక్కొక్కరికి అయిదేండ్ల వంతున జైలు శిక్ష విధిస్తూ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి శ్రీ వి. సి. అవధాని నేడు తీర్పు చెప్పారు.

శ్రీమతి రోషన్ ఖాన్ పైలట్ దుకాణం నుంచి తిరిగి వస్తుండగా రామచంద్ర సింగ్ ఆయన అనుయాయులు ముగ్గురు ఆమెను టాక్సీలోకి బ్రోని తీసుకుపోయారు.

ఆమెను పోలీసులు కొద్ది గంటల తరువాత నగరం బయట వున్న సింగ్‌కు చెందిన ఒక పూరిటికి తరలగొన్నారు.

కేరళలో బస్‌రేట్ల పెంపునకు విరసనగా రాష్ట్రంలోని అన్నిజిల్లాలకు చెందిన ప్రజా సోషలిస్టు పార్టీ వలంటీర్లు 9వ తేదీన సెక్రటేరియట్ ముందు ప్రదర్శన జరుపుతారని త్రివేంద్రం వార్త.

త్రిపుర-తూర్పు పాకిస్తాన్ సరిహద్దు గుర్తింపు

ఢాకా చర్చలలో ప్రతిష్టంభన

ఢాకా, ఆగస్టు 2—

త్రిపుర, తూర్పు పాకిస్తాన్‌లమధ్య సరిహద్దుల గుర్తింపుసమస్యపై ఉభయరాష్ట్రాల అధికారులు గత నాలుగు రోజులనా ఇక్కడ జరిపిన సమావేశం ప్రతిష్టంభనతో ముగిసినట్టు ప్రకటించారు.

ఉభయ రాష్ట్రాల అధికారులు తమ తమ వాదాలపై గట్టి పట్టుదలతో వుండడమే ప్రతిష్టంభనకు కారణమని తెలియజేశారు

వచ్చే సమావేశం తేదీ విషయమై ఎట్టి నిర్ణయం చేయలేదు.

భారతీయ ప్రతినిధివర్గానికి లెఫ్టినెంట్ కర్నల్ ఎ. ఎస్. బోధుని, పాకిస్తాన్ ప్రతినిధివర్గానికి శ్రీ ఎమ్ ఎస్ మహమూద్‌లు నాయకత్వం వహించారు.

త్రిపుర, తూర్పు పాకిస్తాన్‌ల మధ్య మొత్తం 800 మైళ్ళ సరిహద్దు వుండగా ఇప్పటికి 200 మైళ్ళ మేరకే గుర్తింపు జరిగినదని ఇక్కడ అధికారవర్గాలు తెలియజేసినవి.

1963 ఆగస్టు 3 శనివారం
శ్రీశోభకృతునామ సంవత్సర
శ్రావణ శుద్ధ త్రయోదశి
త్రయోదశి: సా॥ 3-5
పూర్వాషాఢ: రా॥ 10-33
వర్జ్యం: ఉ॥ 7-31 నుంచి 9-10 వరకు

1963 ఆగస్టు 4 ఆదివారం
శ్రీశోభకృతునామ సంవత్సర
శ్రావణ శుద్ధ చతుర్దశి
చతుర్దశి: సా॥ 3.41
ఉత్తరాషాఢ: రా॥ 11-00
వర్జ్యం: ఉ॥ 6-42 నుంచి 8-20 వరకు
రా॥ 2-59 ,, 4-35 ,,

ఆంధ్రజ్యోతి

"తమసో మా జ్యోతిర్గమయ"

సంస్కృత భాష: దాని స్థానం

"తక్కిన ఆధునిక భాషల వలె సంస్కృతం సజీవ భాష కాదు; అది మృతభాష సయితం కాదు" అని ఉద్ఘాటించడంలో కేంద్ర విద్యా మంత్రి డాక్టర్ కె. ఎల్. శ్రీమాలి స్వవచన వ్యాఘాత దోషానికి పాల్పడినారా? లేదని మా మనవి.

ప్రజల నిత్య జీవితంలో తన స్థానాన్ని సంస్కృతం ఏనాడు కోల్పోయిందో, ఆనాడే సంస్కృతం మృతభాష అయిపోయింది. ఇది జరిగింది నిన్ననో, మొన్ననో కాదు; దశాబ్దం కిందనో, శతాబ్దం కిందనో కాదు; సహస్రాబ్దాల నాడే! గౌతమ బుద్ధుని కాలం నాటికే అది మతభాషగా, కావ్య భాషగా, రాజాస్థానాల భాషగా మిగిలింది. చివరికి రాజాస్థానాలలో నైనా దాని వినియోగం పరిమితమే, రాజులకు ఆ భాషలో ఎంత ప్రవేశం వుండేదో తెలియదు గాని, రాణులకు మాత్రం అది కొరుకుడు పడేది కాదు. అందువలనే నాటకకర్తలు రాజులతో సంస్కృతంలో మాట్లాడించినా, రాణుల విషయంలో ప్రాకృతాన్నే వినియోగించేవారు!

రెండున్నర వేల సంవత్సరాల క్రితమే ప్రజా బాహుళ్యంలో ప్రచారాన్ని కోల్పోయిన భాషను మృత భాషగా పేర్కొనడం తప్పు కాదుగదా? పోతే, నిన్న తిరుపతిలోని కేంద్రీయ సంస్కృత విద్యాపీఠం ప్రథమ స్నాతకోత్సవ సందర్భంలో ప్రసంగిస్తూ, డాక్టర్ శ్రీమాలి చెప్పినట్టు, ఇతర భారతీయ భాష లన్నింటిని ప్రభావితం చేయడం ద్వారా సంస్కృతం నేటికి కూడా సజీవభాష. అవి ఉత్తరాది భాషలు కానివ్వండి, దక్షిణాదివే కానివ్వండి,— భారతీయ భాష లన్నింటిపై సంస్కృత ప్రభావం ఎంతగానో కానవస్తుంది. మన దేశ భాషలలో దేనిపైనైనా సరే గట్టిగా అధికారం సంపాదించాలంటే సంస్కృత భాషా పరిజ్ఞానం ముఖ్యావసరం.

సంస్కృతం తక్కిన భాషలను ప్రభావితం చేసినట్టే, అన్య దేశ భాషల ప్రభావం— ముఖ్యంగా ద్రవిడ భాషల ప్రభావం — దానిపై విశేషంగా కలదనుకోండి. తిరుపతిలో కేంద్రపీఠం సంస్థాపనకు సిఫారసు చేసిన "శాస్త్రిక్ కమిషన్" అధ్యక్షులు డాక్టర్ సునీతి కుమార ఛటర్జీ ఋగ్వేద భాషకు, కావ్యభాషకు మధ్య కానవచ్చే భేదానికి ప్రధాన కారణం, దానిపై ద్రవిడ భాషల ప్రభావమే అని పేర్కొన్నారు. అయితే, ఈ విషయ మిక్కడ స్పృశించి విడవవలసిందేకాని, వివరించ దగినట్టిది కాదు.

ఏనాడో బహుళ ప్రచారంలోనుంచి తొలగిపోయిన సంస్కృత భాషను ఈనాడు విద్యాలయాలలో త్రిభాషా సూత్రం కింద ఒక నిర్బంధ పఠనీయభాషగా చేయవలెననడం అర్థంలేని మాట. ఈ విషయంలో "శాస్త్రిక్ కమిషన్" చేసిన సిఫారసును త్రోసిపుచ్చడంలో కేంద్ర ప్రభుత్వమేమి, రాష్ట్రప్రభుత్వమేమి ఎంతో నిజ్ఞతను ప్రదర్శించాయి.

త్రిభాషా సూత్రం ప్రకారం విద్యార్థులు ప్రస్తుతం మూడు భాషలను నేర్చుకోవాలి. వీటిలో మొదటిది మాతృభాష; రెండవది ఇండియన్ అధికార భాషగా గుర్తించబడిన హిందీ; మూడవది ఇంగ్లీషు. హిందీ వారైతే హిందీ, ఇంగ్లీషులతోపాటు నాన్-హిందీ భాషను దేనినైనా నేర్చుకోవాలి. ఈ పరిస్థితిలో నాల్గవభాషగా సంస్కృతాన్ని కూడా విధిగా అభ్యసించవలెననడం (డాక్టర్ శ్రీమాలి వివరించినట్టు) విద్యార్థులపై వారు మోయలేని భారాన్ని మోపడమే కాగలదు కేవలం వివిధ భాషల అధ్యయనానికే విశేషంగా కాలాన్ని వినియోగిస్తే, విజ్ఞాన సాధనకు తగిన విరామం లభించక ఎంతో అపకారం జరుగుతుంది కూడా!

నిర్బంధం చేసే వైరి ఆలోచనను విరమించి, సంస్కృత భాషను దానిపై ఆసక్తిగల వారికి నేర్పడానికి తగు సదుపాయా లన్నింటిని విశేషంగా కల్పించడమే సముచితం. దాన్ని స్వచ్ఛందంగా నేర్చుకొనడానికి హెచ్చుమంది ముందుకు రాకపోవచ్చు, మాకు తెలిసినంత వరకు పౌన్నూరు ప్రాచ్య విద్యా సంస్థలో విద్యార్థుల సంఖ్యకంటె ఆచార్యుల సంఖ్య అధికం. తక్కిన ప్రాచ్య విద్యా సంస్థలలోనైనా పరిస్థితులు ఇందు కేమంత భిన్నంగా లేవు. అయినా, సంస్కృతాన్ని నేర్చుకొనగోరేవారికి పూర్తి అవకాశాలను కల్పించవలెననడంలో సందేహం లేదు. ప్రాచీన భారత శాస్త్రాలలో, కళలతో, సారస్వతంలో, మత విషయాలలో పరిశోధన చేయగోరేవారికి సంస్కృత భాషా పాండిత్యం తప్పనిసరిగా కావాలి.

కోరినవారికి సంస్కృతాన్ని నేర్పడంతో సరిపుచ్చక, కేంద్రీయ సంస్కృత పరిషత్తును పోలిన సంస్థలు పరిశోధనలను ప్రోత్సహించాలి. ముద్రణ భాగ్యం పొందని సంస్కృత గ్రంథాలు ఎన్నో వున్నాయి. వాటికోసం అన్వేషించి, దొరికినవాటి నన్నింటిని ప్రచురించాలి. అవసరమైతే, పాత గ్రంథాలకే కొత్త వ్యాఖ్యానాలు వ్రాయాలి. ఈ కృషి (డాక్టర్ శ్రీమాలి నిన్న హెచ్చరించినట్టు) ఎంతో ముఖ్యం. తిరుపతి సంస్థ దీనిపై తన దృష్టిని అధికంగా కేంద్రీకరించాలి.

శ్రీ జి. ఎస్. రాజు పర్స్ అపహరణ

హైదరాబాద్, ఆగస్టు 2— ఆంధ్రప్రదేశ్ శాసన మండలి ఉపాధ్యక్షుడు శ్రీ జి. ఎస్. రాజు నిన్నరాత్రి ఇక్కడ పబ్లిక్ గార్డెన్స్‌లో జరిగిన ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి స్వర్ణోత్సవానికి హాజరయినప్పుడు, ఆయన పర్స్ అపహరింపబడింది. అందులో అయిదు వందల రూపాయలు నగదు, రైలు టికెట్, గుర్తింపు కార్డు వున్నాయి.

శ్రీ సంజీవరెడ్డి ప్రతిభావిశేషాలు

హైదరాబాద్ స్వర్ణోత్సవసభలో మైసూరు ముఖ్యమంత్రి ప్రశంస

హైదరాబాద్, ఆగస్టు 2— శ్రీ సంజీవరెడ్డికి జాతీయ స్థాయిలో కార్యక్రమాలు అప్పగించి, పెద్ద హోదాలో దేశసేవ చేయడానికి ఆయనను వదలిపెట్టాలని తాను భావిస్తున్నానని మైసూరు ముఖ్యమంత్రి శ్రీ ఎస్. నిజలింగప్ప నిన్న ఇక్కడ అన్నారు.

శ్రీ నిజలింగప్ప మైసూర్ పీ.పీ.సీ. అధ్యక్షుడు శ్రీ మహ్మద్ ఆలీతో కలసి నేడు ఇక్కడకు వచ్చారు. శ్రీ సంజీవరెడ్డి స్వర్ణోత్సవ సంఘ వారిచే పబ్లిక్ గార్డెన్స్‌లో, దేశీయోత్సవం దాలలో జరిగిన స్వర్ణోత్సవసభలో శ్రీ నిజలింగప్ప మాట్లాడుతూ శ్రీ సంజీవరెడ్డి చేసుకుపోతున్న ప్రజల అభివృద్ధికి దోహదంచేసిన మహావ్యక్తి అని అభివర్ణించారు. పేదప్రజల పరిస్థితి మెరుగుపరచకపోతే అధికారంవుండి ప్రయోజనం లేదని ఆయన చెప్పారు. శ్రీ సంజీవరెడ్డి కాంగ్రెసు అధ్యక్షుడుగా ఒకటిన్నర సంవత్సరాలు వ్యవహరించిన తీరు, ఆయన దేశానికి భావినాయకుడుగా తగినట్టు వున్నదని శ్రీ నిజలింగప్ప అన్నారు.

శ్రీ సంజీవరెడ్డి సమాధానమిస్తూ, దారిద్ర్యం దేశానికి ప్రథమ శత్రువని చెప్పారు. పేదలకు సహాయ పడడంలో కులం ప్రతిబంధకం కారాదనే శ్రీ నిజలింగప్ప భావాలతో తాను ఏకీభవిస్తానని చెప్పారు. పబ్లిక్ డాక్టర్ జి.ఎస్. మేల్కోటే (ఎం. పి) అధ్యక్ష వహించారు. మైసూర్ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ మహమ్మద్ ఆలీ కూడా ప్రసంగించారు.

అహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ కాశీ ఆలీఖాన్ సన్మాన పత్రం సమర్పించారు. వివిధ ముస్లింసంస్థలవారు ముఖ్యమంత్రికి పూలదండలు వేశారు.

ముఖ్యమంత్రులు చేసిన ఇంగ్లీషు ప్రసంగాలను శ్రీ అక్బర్ అలీఖాన్ (ఎం. పి.) ఉర్దూలోకి అనువదించారు.

ప్రభుత్వం దుబారా

నల్గొండ సభలో జనసంఘం నాయకుని విమర్శ

నల్గొండ, ఆగస్టు 2— అత్యయిక పరిస్థితిలో ప్రభుత్వమే పొదుపు పాటించలేకపోయిందని దుబారాచేస్తున్న ప్రభుత్వానికి ప్రజలకు పిలుపుచేసే హక్కులేదని భారతీయ జనసంఘం అర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ గోపాలరావుఠాకూర్ ఇటీవల ఇక్కడ దొరకహిరంగసభలో ప్రసంగిస్తూ అన్నారు. ప్రభుత్వం ప్రజలకు ఆదర్శంగా వుండాలని ఆయన అన్నారు.

పరిపాలనలో పొదుపు, బకాయిలవసూళ్ళు పన్ను లెగవేసేవారి పట్టివేత. ఎగుమతి దిగుమతి లైసెన్సుల వేలానికి ప్రభుత్వం పూనుకుంటే కోట్లాది రూపాయల ఆదాయం వస్తుందని అది రక్షణావసరాలకు అభివృద్ధి కార్యక్రమాలకు పనికొస్తుందని ఆయన అన్నారు.

అధికార పార్టీలోని అంతఃకలహాలవల్ల అది ప్రజా విశ్వాసాన్ని కోల్పోయిందని ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ పాలనకు ప్రెసిడెంట్ పరిపాలన ఏర్పాటు చేయాలని శ్రీ ఠాకూర్ వివరించారు.

శ్రీ ఠాకూర్ గౌరవార్థం మరునాడు స్థానిక వ్యాయవాది శ్రీ కట్టా రామరెడ్డి తేపీటివిందు చేశారు శ్రీ ఠాకూర్ ఆ సందర్భంలో ప్రసంగిస్తూ భారతీయ జనసంఘం స్థాపించడంలో స్వర్గీయ శ్యామ ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను వివరించారు. శ్రీ కె రామరెడ్డి వందన సమర్పణ చేశారు

శ్రీ మొట్టపల్లి విశ్వనాథం జనసంఘం ఆర్గనైజరుగా నియమింపబడ్డారు!

ఆగస్టు అయిదవ తేదీనుంచి కోపెన్‌హాగన్‌లో జరగ అంతర్జాతీయ లాటిన్ డైనమిక్స్ మహాసభలో పాల్గొనవలసిందిగా ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్‌లో మెడిక్స్ శాఖ ప్రధానాధ్యాపకుడు శ్రీ ఆర్. ఎస్ కృష్ణన్ ఆహ్వానింప బడినట్టు బెంగుళూరు వార్త.

కృష్ణాజిల్లా కాంగ్రెస్ ఎ. ఆర్. వో. ల జాబితా

[1 వ పేజీ తరువాయి]

అధ్యక్షులు శ్రీ కట్టికి అధికార మిస్తూ శ్రీ తమ్మాబత్తుల లక్ష్మీనరసయ్య ప్రతిపాదించిన తీర్మానాన్ని శ్రీ చెన్నుపాటి రామకోటయ్య బలపరచారు.

శ్రీ పేట బాపయ్య తీర్మానాన్ని వ్యతిరేకించారు. వర్కింగ్ కమిటీ తీర్మానాన్ని అమోదించింది

శ్రీ పేట బాపయ్య ప్రసంగిస్తూ ప్రతి సభ్యుడు తమకు తోచిన పేర్లను యిచ్చే హక్కువున్నదా అనిప్రశ్నించారా అలా ఇవ్వవచ్చునని, ఆ జాబితాలను ప్రదేశ్ రిటర్నింగ్ ఆఫీసర్‌తో కలిసి పరిశీలించి తుది జాబితా తయారు చేయడం జరుగుతుందని శ్రీ సూరత్‌సింగ్ వివరించారు.

అంతకు ముందు శ్రీ సింగ్ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ జిల్లాలోని ఎ. ఆర్. వో. జాబితాను సమర్పించ వలసిందిగా తాను జిల్లా కార్యదర్శిని కోరినట్లు తెలియజేశారు.

ఎన్నికలు న్యాయంగాను, సక్రమంగాను జరగడానికి తాను ప్రయత్నిస్తానని కూడా ఆయన తెలియజేశారు.

కాంగ్రెసు సంస్థ పాటవం పెంపుదల

శ్రీ తులసీదాస్ జాదవ్ సూచనలు

సుశిక్షితులైన కార్యకర్తలు అవసరమని, ప్రజాబాహుళ్యంతో సన్నిహితత్వం పెరగాలని వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఆగస్టు 2—

కాంగ్రెసు సంస్థలో సుశిక్షితులైన కార్యకర్తలను ఏర్పాటు చేయాలని, అధ్యయన కేంద్రాలు ప్రవేశపెట్టాలని, ప్రజలతో సన్నిహిత సంబంధాలు ఏర్పాటు చేసుకోవాలని ప్రదేశ్ కాంగ్రెస్ రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీ తులసీదాస్ జాదవ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ దామోదరం సంజీవయ్యకు సూచించారు

అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అత్యవసర సమావేశంలో పరిశీలించడానికి, సంస్థను పటిష్టంచేసే కొన్ని సూచనలను శ్రీ జాదవ్ కాంగ్రెస్ అధ్యక్షునికి పంపారు. అత్యవసర సమావేశం 9, 10 తేదీలలో జరుగుతుంది.

శ్రీ జాదవ్ కాంగ్రెస్‌లో కొత్త రక్తం అవసరాన్ని నొక్కి చెప్పారు. ఈ రోజులలో ప్రతివారు కాంగ్రెస్‌లో చేరి, డబ్బుతో ఓట్లు సంపాదించి, బాధ్యతాయుతమైన పదవులను సంపాదిస్తున్నారని శ్రీ జాదవ్ పేర్కొన్నారు. పేదలకు, నిష్కళంకమైన కార్యకర్తలకు ఈ మహాసభలో ఎక్కువగా స్థానం లభించడం లేదని పేర్కొన్నారు.

ఇదే పద్ధతి కొనసాగితే కాంగ్రెస్ సిద్ధాంతాలు, ఆశయాలు కాగితాలపై మిగిలి గతించిపోతాయని ఆయన అన్నారు. పెట్టు పంచభవలెనే, కాంగ్రెస్‌లో కూడా సీనియారిటీ, పరిపక్వత కొనసాగించుకు ప్రాముఖ్య మివ్వాలన్నారు. వీటన్నిటి అనుభవం కలిగి అనేక పరీక్షలను తట్టుకొన్న కార్యకర్తలు నిర్లక్ష్యం చేయబడుతున్నారని, వారికి సక్రమమయిన ఆదరణ లభించడం లేదని శ్రీ జాదవ్ పేర్కొన్నారు. కొన్ని చోట్ల కొత్తవారికి సావకాశం లభించడం లేదన్నారు. సీనియర్లను గౌరవిస్తూ, పరిపక్వతలను కొనసాగిస్తూనే, కొత్తవారిని పైకి తీసుకురావాలని ఆయన అన్నారు.

కార్యకర్త కృషికి గుర్తింపు వుండడం లేదని శ్రీ జాదవ్ అభిప్రాయపడ్డారు పదవీ పార్టీ సేవచేసే వారినిగుర్తించాలన్నారు దిన కర్తవ్యనిర్వహణకు కార్యకర్తలను ప్రోత్సహించాలని పేర్కొన్నారు కార్యకర్తలకు సలహాలు ఇవ్వడానికి కేంద్ర స్థాయిలో ఒక అధికారి వుండాలన్నారు.

ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీలను తప్పనిసరుల నుంచి తిప్పివేయడానికి అవసరమైతే ఎ. ఐ. సి. సి. కు అధికారం వినియోగించాలని కూడా శ్రీ జాదవ్ సూచించారు.

ముసునూరు సమితి కాంగ్రెసు కార్యకర్తల సమావేశం

నూజివీడు, ఆగస్టు 2— ముసునూరు పంచాయతీ సమితి కాంగ్రెసు కార్యకర్తల సమావేశం స్థానిక ఉయ్యూరు రాజావారి బంగాళాలో శనివారం జరిగింది, డాక్టర్ కె ఎల్ రావు కేంద్ర జల, విద్యుచ్ఛక్తి శాఖామంత్రి యియమితులైన సందర్భంగా పథనారు తమ సంతోషం వ్యక్తం చేశారు నూజివీడు తాలూకాలో కాంగ్రెసు నిర్వహణ పటిష్టం గావించడానికి తాలూకా కార్యకర్తల నుంచి ఒక కమిటీని ఎన్నుకొనడానికి ఆగస్టు ఒకటవ తేదీన నూజివీడు, ముసునూరు పంచాయతీ సమితుల కాంగ్రెసు అధ్యక్షులు సంయుక్త సమావేశం జరిపి వారి సలహాలను పొందుటకు తీర్మానించారు.

తాలూకా రైతుల దుస్థితిని ప్రభుత్వం దృష్టికి తెచ్చి వారి కష్టాల వివరణకు తాలూకా రైతు కాంగ్రెసు మహాసభను తాలూకా బస్సు ప్రయాణీకుల యిబ్బందులను రోడ్డు రవాణా సంస్థకు తెలియజేయడానికి తాలూకా స్థాయిలో బస్సు ప్రయాణీకుల సంఘాన్ని ఏర్పాటు చేయాలనికూడా తీర్మానాలలో ఆమోదించారు.

శ్రీమతి రంగనాయకమ్మ

కొంకణాలం జిల్లా జడ్జిగా పనిచేసి పదవీ విరమణ చేసిన శ్రీ టి. యం. రామచారియులు గారి తల్లి శతవృద్ధురాలు శ్రీమతి టి. టి. రంగనాయకమ్మ ఇటీవల తమ స్వగృహంలో మృతిచెందారు. వీరికి అనేక మంది మనుమలు, ముమనుమలు కలరు.

నూజివీడు ప్రాంతంలో వేరుశనగ పైరుకు తెగుళ్లు

హనుమాన్ జంక్షన్, ఆగస్టు 2— నూజివీడు తాలూకాలో వర్షాలు లేకపోవడం మూలంగా వేరుశనగ పైరుకు పేను పట్టింది, రసాయనిక మందుల కొరకు రైతులు సమితి అధికారులను వ్యవసాయ శాఖ ఎక్స్‌పెర్ట్స్ అధికారికి విన్నవించారు

వర్షాలు లేని కారణంగా వరిపైర్లు అవలేవు రెండవ పైరు వేరుశనగ పైరు పరిస్థితి ఈ విధముగా వున్నది. కావున వెంటనే తెగుళ్ళు, పేను కొరుకుడు నివారణకు పురుగుమందు పంపిణీ చేయించవలసినదిగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారికి ప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రికి పెక్కు మంది పంచాయతీ అధ్యక్షులు విజ్ఞప్తి చేశారు.

నూజివీడులో ఆర్. టి. సి. కొత్త భవనాలు

శ్రీ కె. సుబ్రహ్మణ్యంచే ప్రారంభోత్సవం

విజయవాడ ఆగస్టు 2— నూజివీడులో ఆర్.టి.సి. డిపో కొత్త భవనాలను గతనెల 30వ తేదీన కృష్ణాజిల్లా కలెక్టర్ శ్రీ కె. సుబ్రహ్మణ్యం ప్రారంభోత్సవం చేశారు.

డివిజినల్ కంట్రోలర్ శ్రీ ఎస్. సుబ్బారాయుడు, ఇన్‌చార్జ్ సూపర్‌వైజర్ శ్రీ షేక్ జహీరుద్దీన్ కలెక్టరుకు స్వాగత మిచ్చారు శ్రీ సుబ్బారాయుడు మాట్లాడుతూ బస్సు సమర్థంగా నడపడంలో కొన్ని ఇబ్బందులు ఎదుర్కొనవలసి వస్తున్నదన్నారు. ఈ సందర్భంలో ప్రజల సూచనలు చేస్తే వాటికి ప్రాముఖ్యత ఇవ్వబడుతుందని చెప్పారు.

కలెక్టర్ శ్రీ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ రోడ్డు రవాణా సంస్థవారు ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికి సమర్థవంతంగా పని చేస్తున్నారని శాఘించారు. ప్రయాణీకులకు విశ్రాంతి కేంద్రాలు ఏర్పాటు చేయడానికి స్థలాలు ఎన్నుకనేసే సందర్భంలో తాను సంపూర్ణ సహకారం అందజేస్తానని హామీ ఇచ్చారు.

అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ శ్రీ ఆర్. వి. కిరణకుమార్ వందన సమర్పణ చేశారు.

[1 వ పేజీ తరువాయి]

నిమిత్తం వ్యయపరచడానికి సమితి వద్ద నిధులు లేవు అందుచేత దివరెండం పిర్యాదు పంపడం సమయాన్ని వృథాపరిచి నట్లవుతుందని ఆయన వివరించారు.

మలేసియా అవతరణ: వాయిదా పడనున్నందుకు బ్రిటన్ విచారం

లండన్, ఆగస్టు 2 — మలేసియా సమాఖ్య అవతరణ తేదీ వాయిదా పడే సూచనలు కానవస్తున్నందుకు బ్రిటిష్ ప్రభుత్వం విచారిస్తున్నదని ఇక్కడి అధికారవర్గాలు తెలియజేసినవి.

ఈ తేదీని మార్చవేసే ఉద్దేశమున్నట్టు మలయా ప్రధానికూడా బ్రిటిష్ ప్రభుత్వానికి తెలియజేయ లేకని చెప్పారు.

శిఖరాగ్రసభ: ఆదివారం వరకు కొనసాగ గలదని వార్త

మాస్కో, ఆగస్టు 2—మలేసియా శిఖరాగ్ర సభ మరొకరోజు వరకు పొడిగించారని ఇది ఆదివారం ఉదయంతో సమాప్తం కాగలదని నేడిక్కడ అధికార ప్రకటన వెలువడింది.

సహకార పరపతి సంఘాల బాధ్యతలు

తెనాలి సభలో కలుపురు ప్రముఖుల సూచనలు

తెనాలి, ఆగస్టు 2— స్థానిక తాలూకా తపాలా శాఖోద్యోగులు సహకార పరపతి సంఘం ప్రథమ మహా జనసభ శ్రీ కన్నెగంటి రెడ్డెమ్మ (జిల్లా కేంద్ర సహకార బ్యాంకు అధ్యక్షురాలు) అధ్యక్షతన ఇటీవల జరిగింది.

శ్రీ రెడ్డెమ్మ, తమ ప్రసంగంలో తంతి తపాలా ఉద్యోగులు తెనాలి పట్టణమున సహకార పరపతి సంఘమును నెలకొల్పి కొన్నందుకు హర్షం వెలిబుచ్చారు. కేవలం సంఘం అప్పులు తీసుకొనడం, చెల్లించడమే గాక, సంఘ సభ్యులు సహకార సూత్రములను అర్థమగునట్లు సమైక్యంతో కృషి చేసి, సంఘం ఉన్నత స్థాయి నొంది ఇతర సంఘములకు ఆదర్శముగా నుండునట్లు కృషి చేయవలసినదిగా ఉద్బోధించారు. ఆర్థిక సహాయమును గురించి బ్యాంకు సార్వజనీనమైనంతవరకు సంఘానకు సహకరించగలదని వాగ్దానం చేశారు.

గుంటూరు పర్యవేక్షణ సహకార డివ్యూటీ రిజిస్ట్రారు శ్రీ సి. వి. కృష్ణారెడ్డి మాట్లాడుతూ సంఘము శేషలం పరపతి పొందుటయేగాక నిత్యజీవితానవర వస్తువులను సంఘము ద్వారా కొనుగోలు చేసి సంఘ సభ్యులకు అందించుటకు తోడ్పడునట్లు ప్రయత్నించాలని అన్నారు.

పరపతిని పక్షమైన పద్ధతిలో వినియోగించవలసిందిగాను, పాలకవర్గము పట్టుదల, కార్యదీక్షతో వ్యవహరించి సంఘ శ్రేయస్సును పాటుపడాలన్నారు.

జిల్లా బ్యాంకు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ సి. నారాయణస్వామి సహకార సూత్రమును వివరించి, ప్రతి సభ్యుడు స్వార్థరహితముగా కృషి చేసి సంఘ శ్రేయస్సుకు తోడ్పడాలని చెప్పారు.

ఈ సభలో సూతన పాలకవర్గానికి శ్రీయుతులు ఎ. అంజనేయులు (అధ్యక్షుడు) కె సోమశేఖరరావు (కార్యదర్శి), కె. ఫ్రెడరిక్ (కోశాధికారి)గారలను ఎన్నుకొన్నారు శ్రీ కె. వరసింహారావు వందన సమర్పణ చేశారు.

హిందూపురంలో బాపూజీ కళా నికేతన్ వార్షికోత్సవం

హిందూపురం, ఆగస్టు 2— స్థానిక బాపూజీ కళా నికేతన్ త్రయోదశ వార్షికోత్సవం ఈ మధ్య జరిగింది. నికేతన్ కార్యదర్శి శ్రీ యం. బావన్నశాస్త్రి జాతీయ పతాకమును నికేతన్ ప్రధాన కార్యాలయం ఆవరణలో ఆవిష్కరించారు.

సాయంత్రం బహిరంగ సమావేశం జరిగింది. నికేతన్ అధ్యక్షులు శ్రీ అర్కనారాయణవర్మ 33 వ జన్మదినోత్సవమును పురస్కరించుకొని నికేతన్ తరపున కార్యదర్శి శ్రీ బావన్న శాస్త్రి సూతన వస్త్రములను శ్రీ వర్మకు సమర్పించి సన్మానించారు.

శ్రీ యన్. ఆర్. దేవరాజులు శ్రీ వర్మ గారిని, శ్రీ జి. సాగరాజు సభాధ్యక్షులను పుష్పహారాలంకృతులను చేశారు.

శ్రీయుతులు జి. వెంకటాండప్ప, యం. బావన్నశాస్త్రి, జి. సాగరాజు, జి. ఆనంద శ్రీ వర్మ కార్యక్షేత్రము, కళలయందు వారికిగల ఆసక్తి, వారి సేవను ప్రస్తుతించారు.

శ్రీ వర్మ తమకు జరిపిన సన్మానమునకు తగిన కృతజ్ఞతా సమాధాన మిచ్చారు

13 సంవత్సరాల నికేతన్ చరిత్రను క్లుప్తముగ శ్రీ వర్మ తమ ప్రసంగంలో తెలియపరచారు.

తదనంతరం కార్యదర్శి వందన సమర్పణ చేశారు ఆహూతులకు శ్రీ వర్మ అల్పాహార విందు చేశారు.

ఎయిడెడ్ స్కూళ్ళకు నెలసరి గ్రాంటులు

అందజేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సమ్మతి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఆగస్టు 2—

రాష్ట్రంలోని ఎయిడెడ్ పాఠశాలలకు నెలసరి గ్రాంటులను అందజేయడానికి విద్యాశాఖ అంగీకరించినట్టు నేడిక్కడ తెలియవచ్చింది.

ఈ ఉత్తర్వు ఏప్రిల్ ఒకటవ తేదీనుంచి అమలులోకి రాగలదని ప్రకటించారు

ఈ మేరకు బడ్జెట్ నిధులనుంచి గ్రాంటులు మంజూరు చేస్తారు.

ఉపాధ్యాయ ప్రతినిధులకు, రాష్ట్ర విద్యాశాఖాధికారులకు నిన్న ఇక్కడ జరిగిన సమావేశంలో పై నిర్ణయం చేయబడింది

తెలంగాణా పాఠశాలలకు గ్రాంటులను హెచ్చింపడానికి వీలుగా నిధులను సవరించే సమస్యను ప్రభుత్వం శ్రద్ధతో పరిశీలిస్తున్నదని ఉపాధ్యాయ ప్రతినిధులకు విద్యాశాఖాధికారులు తెలియజేశారు.

ఉపాధ్యాయులకు కనీస సౌకర్యాలు, తెలుగు పండితులకు, జిల్లా టీచర్లకు యూనిఫారమ్స్ కమిషన్ వేతనాలు మంజూరు చేసే సమస్యలు కూడా పరిశీలనలో ప్రస్తావనకు వచ్చినవి.

ఈ సమావేశంలో విద్యాశాఖ కార్యదర్శి శ్రీ ఎల్ ఎన్. గుప్తా, విద్యాశాఖ డైరక్టర్ శ్రీ వి. సి. వామనరావు జాయింట్ డైరెక్టర్ శ్రీ ఎల్. బుల్లయ్య, శాసనమండలిలో ఉపాధ్యాయ ప్రతినిధులు ఎనిమిది మంది పాల్గొన్నారు.

శ్రీ సంజీవరెడ్డి

హైదరాబాద్ ఆగస్టు 2— ఐ.సి.సి. ప్రత్యేక సమావేశంలో పాల్గొనే నిమిత్త ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ఆగస్టు ఏడవ తేదీన బయలుదేరి ఢిల్లీ వెడతారు

12వ తేదీన ఆయన తిరిగి హైదరాబాద్ వస్తారు

కేరళలో గతఏడాది ధాన్యం ఉత్పత్తి 1959-60 సంవత్సరం కంటె 20 శాతం అధికంగా జరిగినట్టు కేరళ వ్యవసాయ మంత్రి శ్రీ ఇ. పి. పౌలస్ ఆగస్టు ఒకటవ తేదీన మద్రాసులో చెప్పారు.

దినవాక్యం

రమణక్కపేట గ్రామానికి పోస్టల్ సౌకర్యాలు

కృష్ణాజిల్లా నూజివీడు తాలూకా రమణక్కపేట గ్రామంలో సుమారు యాభై సంవత్సరాల నుంచి బ్రాంచి పోస్టాఫీసు వుండి యాభై గ్రామాలకు సైగా యిదే మూలాధారంగా పని చేస్తున్నది. లోగడ దీని మేరియాలోగల సుమారు ఇరవై గ్రామాలలో బ్రాంచి పోస్టాఫీసులు ఏర్పడి పని చేస్తున్నవి ఈ గ్రామాలన్నింటికి రమణక్కపేట గ్రామమే కూడలిగా వున్నది జయవారం, ఏలూరు పట్టణములనుండి రమణక్కపేట వరకు మాత్రమే ఆర్ టి సి బస్సు పర్యేసుగడదు ప్రయాణ సౌకర్యాలు తగుల అటంకాలేవీ లేవు. ఈ గ్రామానికి ఆనుకొనియే వున్న బ్రాంచి పోస్టాఫీసులను విస్మరించి పేట ధర్మాజిగూడెం. నూజివీడు సబ్ పోస్టాఫీసుల క్రింద చేర్చి రమణక్కపేట గ్రామ బ్రాంచి పోస్టాఫీసును సబ్ పోస్టాఫీసుగా ఏర్పాటు చేయకపోవడం మిగుల విచారకరమైన విషయం.

రమణక్కపేట గ్రామ బ్రాంచి పోస్టాఫీసును సబ్ పోస్టాఫీసుగా మార్చే విషయం గత 10, 12 సంవత్సరాల నుంచి ఆలోచనలో వున్నది. గాని యింతవరకును పోస్టల్ డిపార్టుమెంటువారు శీఘ్ర కార్యలు గైకొని వుండలేదు. ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమైన యిత్తడి, కంచు పరిశ్రమలకు, పారిశ్రామిక వ్యాపార రంగాలకు రమణక్కపేట కూడలి. చుట్టుపట్ల గ్రామాలకు కేంద్ర గ్రామమై వున్నది. టెలిగ్రాం, టెలిఫోన్ సౌకర్యాలు లేవు. ఇక్కడకు పది మైళ్ళలో నూజివీడు గలదు చుట్టుపట్ల పది మైళ్ళ గ్రామాల వరకు యిదే కూడలి.

కావ సాధ్యమైనంత త్వరలో ఈ గ్రామానికి సబ్ పోస్టాఫీసును ఏర్పరచి, ఈ ప్రాంతం ప్రజలకు టెలిగ్రాం టెలిఫోన్ సౌకర్యాలు చేకూర్చగలరని ఆశిస్తున్నాను

బోగుల శంకరరావు
ప్రెసిడెంట్,
రమణక్కపేట పంచాయతీ

రామచంద్రపురంలో కాలేజీ ఆవశ్యకత

తూర్పు గోదావరి జిల్లాలో ప్రతి పంచాయతీ సమితికి ప్రభుత్వం ఒక హైస్కూలును స్థాపించింది కాని పై తరగతులు చదవడానికి చదివిన కాలేజీలు లేవు ప్రతి సంవత్సరం కొనిన వందలమంది విద్యార్థులకు కాలేజీలలో సీట్లు దొరకక నిరుత్సాహపూర్తులగుతున్నారు.

తాలూకా ప్రధాన కేంద్రమైన రామచంద్రపురంలో హైస్కూలును కీ॥ శే॥ కృష్ణమూర్తి పేరు రాజావారు గారు సుమారు 100 యకరముల పంటభూమిని యిచ్చి స్థాపించారు ఆ ఆదాయం జిల్లా పరిషత్తు ఆధీనంలో వున్నది ఇంత ఆదాయమున్న హైస్కూలు ఈ ప్రాంతంలో లేదనేచెప్పాలి హైస్కూలు స్థానే కాలేజీ స్థాపించిన నీట్లగొంత తీరవచ్చు.

ప్రభుత్వం ఈ విషయాన్

తెనాలి పట్టణ వెనుకబడిన జాతుల మహాసభ

శ్రీ తులాబాదుల అచ్యుతరాయలు మృతికి సంతాపం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తెనాలి, ఆగస్టు 2— పట్టణ వెనుకబడిన జాతుల కార్యకర్తల సమావేశం ఇటీవల శంకరుని ధర్మపత్ని అధ్యక్షతలో మేజర్ పుళ్ళక్కి అధ్యక్షతన జరిగింది.

ఆంధ్రరాష్ట్ర వెనుకబడిన జాతుల సంఘ వ్యవస్థాపకులైన శ్రీ తులాబాదుల నాగేశ్వరరావు కూడా హాజరైనారు.

గత సంవత్సరం ఉత్తర - దక్షిణ రాష్ట్రాలలో నైనా సైనికులను ధైర్య సాహసాలతో ఎదిరించి వీరస్వర్గ మలంకరించిన వారిలో ఒకరగు శ్రీ తులాబాదుల నాగేశ్వరరావు ప్రథమ పుత్రుడు లెఫ్టినెంటు తులాబాదుల అచ్యుతరాయల వీరమరణం పట్ల సభవారు తమ గాఢ సంతాపం ప్రకటిస్తూ, వారి కుటుంబమునకు సానుభూతి తెలుపుతూ తీర్మానించారు.

వెనుకబడిన జాతుల ఉద్యమం పట్ల వెనుకబడిన జాతుల నిర్వర్తవ్యం పట్ల ఈ మధ్య ప్రభుత్వ స్థాయిలోను, ఇతరత్రాను అనేక రకాలైన విర్యచనాలు చేస్తూ అధికారంలో ఉన్న పెద్దలుకూడా ప్రకటనలు చేయడం జరుగుతున్నది. అందువలన రాష్ట్రములోని వెనుకబడిన వర్గాలకు సంబంధించిన వివిధ కక్షలను తీర్చగలైతన్యవరచి సమీకరించవలసిన అవసరం ఎంతైనా ఏర్పడివది.

ఈ గోగా ముఖ్యంగా మన రాష్ట్రంలో మంత్రివర్గ స్థాయిలో జరుగుతున్న వెనుకబడిన తరగతులను గురించిన చర్చలను ఈ సమావేశం గుర్తించి, త్వరపడి, వెనుకబడిన తరగతుల నిర్వర్తనమును ఆర్థిక పరిస్థితికి ముడిపెట్టకుంటూ, ఆ విషయమును గురించి జాగ్రత్తగా పరిశీలించుటకై మంత్రివర్గ సమావేశమును వాయిదా వేయడం ప్రత్యేకంగా గమనార్హం, దాని ఈ సమావేశం రాష్ట్ర మంత్రివర్గమును హృదయపూర్వకంగా అభినందించింది.

రాష్ట్ర మంత్రివర్గం ఈ విషయం తిరిగి పరిశీలించే లోపల ఒక సమగ్ర నివేదిక తయారుచేసి రాష్ట్ర ముఖ్యమంత్రికి సంక్షేమ శాఖామంత్రి రాయబారవర్గంద్వారా సమర్పించి, వారితో చర్చించవలసిన అవసరం కలదని, అట్టి నివేదికను తయారు చేయుటకు శ్రీ తులాబాదుల నాగేశ్వరరావు వాయకత్వమున మేజర్ (డాక్టర్) కె పుళ్ళక్కి శ్రీ వగడాల లక్ష్మయ్య శాసనసభ్యులు శ్రీ తుమ్మా సుబ్బారావుగారలను ఒక రాయబార వర్గంగా పంపుటకు తీర్మానించారు.

ఆగస్టు నెలలో తెనాలిలో వెనుకబడిన తరగతుల రాష్ట్ర కార్యకర్తల సమావేశం జరుపుటకు నిర్ణయించారు.

హనుమాన్ జంక్షన్‌లో అసుపత్రి కొరత

వెంటనే ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి అభ్యర్థన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హనుమాన్ జంక్షన్, ఆగస్టు 2—కృష్ణా పశ్చిమ గోదావరి రెండు జిల్లాలకు నూజివీడు, పెనుపాడు, వీరవల్లి, మునునూరు, బ్లాకు ప్రాంతాలకు కూడలిగావున్న హనుమాన్ జంక్షన్‌లో నేటి వరకు ప్రభుత్వం వారు ఆసుపత్రి ఏర్పాటు చేసి యుండలేదు. ఇక్కడ ఆసుపత్రి లేని కారణాన ఈ ప్రాంత ప్రజానీకం ఏలూరు, నూజివీడు విజయవాడ, గుడివాడ పట్టణాలకు వెళ్ళవలసి వస్తున్నది. సామాన్య ప్రజానీకం పట్టణాలకు వెళ్ళలంటే చాలా వ్యయప్రయాసలకు గురి అవుతున్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వంవారు వెంటనే కూడలి స్థలమైన హనుమాన్ జంక్షన్‌లో ఆసుపత్రి ఏర్పాటు చేయవలసిందిగా ప్రభుత్వానికి స్థానిక విశిష్ట సంస్థలవారు విజ్ఞప్తి చేశారు హనుమాన్ జంక్షన్ కృష్ణా, పశ్చిమ గోదావరి, రెండు జిల్లాలకు గుంట చేత ఏ జిల్లా అధికారులుకూడ ఈ నెలలోపై శ్రద్ధచూపక పోతున్నందున స్థానిక పౌరులు ఆందోళన చెందుతున్నారు.

సిరిసిల్ల స్కూల్‌లో మంత్రివర్గం ఎన్నికలు

సిరిసిల్ల, ఆగస్టు 2— సిరిసిల్ల జూనియర్ బేసిక్ పాఠశాలలో మంత్రి మండలి నూతనపద్ధతిలో శ్రీ ఎస్. డాక్టర్ అధ్యక్షతన ఇటీవల ఎన్నికలు జరిగాయి మొత్తం 18 సీట్లలో ఆరు సీట్లకు పోటీలేకుండ ఎన్నికైనారు మిగతా సీట్లకు రహస్య బాలెట్ పద్ధతిలో ఎన్నిక జరిగింది 3 4 5 తరగతుల బాలురకుకూడా ఓటు హక్కు ఇవ్వబడినది. శ్రీ డి. ఎస్. రెడ్డి ఎన్నికల నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీయుతులు ఇ. యం. బుచ్చిరెడ్డి, నారాయణ రెడ్డి, ఇతర ప్రముఖులు కూడా హాజరయ్యారు.

ఎ. మురళీధర్ (ముఖ్యమంత్రి), జి. రాజేశ్వర్, కె. శంకర్, బి. శంకర్, పి. ఎస్. బాలయ్య, ఎ. కైలాసం, వి. వాసరయ్య, పి. నారాయణ, ఎస్. నారాయణ, సి. రాములు, టి. సత్యనారాయణ వివిధ శాఖలకు మంత్రులుగా ఎన్నికయ్యారు.

చుండి హత్యకేసు ముద్దాయిలకు జీవితఖైదు విధింపు

నెల్లూరు అడిషనల్ జిల్లా సెషన్స్‌జడ్జి తీర్పు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నెల్లూరు, ఆగస్టు 2 — కందుకూరు తాలూకా చుండి గ్రామస్తుడు అయిరపాని నరసింహం అనే వ్యక్తిని హత్య చేసినేరానికి ఏడుమంది ముద్దాయిలకు జీవితఖైదు శిక్ష విధిస్తూ అడిషనల్ జిల్లా సెషన్స్ జడ్జి శ్రీ కె అప్పల నరసయ్య గత నెల 26 వ తేదీన తీర్పు చెప్పారు. జీవిత శిక్ష విధించబడిన ముద్దాయిల పేర్లు: మత్తగాని మూలం సుబ్బయ్య (చుండి) చుండి ఆదిశేషయ్య, చుండి వెంకటేశ్వరరావు, మత్తకాని వెంకటేశ్వర్లు, అయిరపాని సీతారామయ్య (చీరాల) చెరువుపల్లి పెంచలయ్య, బోడా నరసింహం (చుండి) చెరువుపల్లి అంకయ్య

ముద్దాయిలు అంతా కలసి 1962 డిసెంబర్ 7 వ తేదీన అయిరపాని నరసింహంను తీవ్రంగా కొట్టగా, అతడు మరుసటి రోజు ఆగాయాలతో కందుకూరు ప్రభుత్వ ఆసుపత్రిలో మరణించినట్లు ప్రాసిక్యూషన్ వారు అభియోగంలో పేర్కొన్నారు.

అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ కె. రామచంద్రారెడ్డి ప్రాసిక్యూషన్ నిర్వహించారు. ముద్దాయిల తరపున శ్రీ వి అనింతరామయ్య వాదించారు.

అసంవారిపల్లె హత్య కేసు

ముద్దాయిలకు జీవిత ఖైదు విధిస్తూ నెల్లూరు సెషన్స్ జడ్జి తీర్పు

నెల్లూరు, ఆగస్టు 2—అనంతవారిపల్లె ఉత్తరంగా ఒక మైలులో వున్న గొండివాక వద్ద గత మే 30వ తేదీన పులిమిద ప్రయ్య అనే వ్యక్తిని గొడ్డలి కర్రలతో పొడిచి తంపిన నేరానికి కావిగిరి తాలూకా బాపనపల్లి గ్రామస్థులు గుజ్జం మునయ్య, గుజ్జం పెనరసయ్య, గుజ్జం నాగిరెడ్డి (రెండవ ముద్దాయి కొడుకు) గుజ్జం పొట్టిముద్దయులకు యావజ్జీవిత కారాగార శిక్ష విధిస్తూ జిల్లా సెషన్స్ జడ్జి శ్రీ ఎం రామకృష్ణ దరాజు గత నెల 25 వ తేదీన తీర్పుచెప్పారు.

ఒకటవ ముద్దాయి మునయ్య హత్య కావింపబడిన తండ్రయ్యవద్ద 90 గొర్రెలు 2 005 రూపాయలకు కొన్నాడు. డబ్బు చెల్లించలేదు. ఎన్నోసార్లు అడుగగా అరువందల రూపాయలు చెల్లించాడు హత్యకు రెండు మాసాలకు పూర్వం ఒకటవ ముద్దాయికి చెందిన గొర్రెలు అసంవారిపల్లెద్దర్ మేత మేస్తుండగా తండ్రయ్య ముద్దాయి తరఫ బాకీదారు 150 గొర్రెలను అమ్మివేశారు. దాదాపు ఎనిమిది వందల రూపాయలు రాగా బాకీకింద జమకట్టు కున్నారు

దానితో ముద్దాయి మిగతా ముద్దాయిలతో కలసి లక్ష్మయ్య బరిపై వెడుతుండగా గొండివాకవద్ద కత్తులతో ఎదుర్కొన్నారని ఆ దెబ్బలతో లక్ష్మయ్య వెంటనే మరణించాడని ప్రాసిక్యూషన్‌వారు తమ అభియోగంలో పేర్కొన్నారు.

పబ్లిక్‌ప్రాసిక్యూటర్ శ్రీ జి సారథి గపాజి ప్రాసిక్యూషన్ నిర్వహించారు. శ్రీయుతులు ఎ. వి ఎస్ సుబ్బారావు, టి రామమూర్తి ముద్దాయిల తరపున వాదించారు.

కమ్యూనిస్టుల కార్మిక వ్యతిరేక చర్యలు

పెదకాకాని సభలో శ్రీ టి. రంగారెడ్డి విమర్శ

పెదకాకాని ఆగస్టు 2— స్థానిక టెక్స్‌టైల్స్ వర్కర్స్ యూనియన్ సర్వసభ్య మండలి సమావేశం గత నెల 21 వ తేదీన ఇక్కడ జరిగింది. నేషనల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు శ్రీ టి రంగారెడ్డి మాట్లాడుతూ, కమ్యూనిస్టుల కార్మిక వ్యతిరేక చర్యలను ఖండించారు కమ్యూనిస్టుల మౌనంలో పడకుండా భారత జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ అధ్యక్షుల హక్కులకై పోరాడవలసిందిగా చెప్పారు.

శ్రీ వి. వి. సుబ్బారావు మాట్లాడుతూ భారత జాతీయ టెక్స్‌టైల్స్ వర్కర్స్ ఫెడరేషన్‌ను బలపరచవలసిందిగా కోరారు.

శ్రీ జి. వి. ఆంజనేయశర్మ కూడ మాట్లాడారు.

చిలమకూరులో గ్రామ సహాయకుల శిక్షణ శిబిరం ఏర్పాటు

మెకటగిరి ఆగస్టు 2—మెకటగిరి సమితిలోని చిలమకూరులో ఈ మధ్య గ్రామ సహాయకుల శిక్షణ శిబిరం నిర్వహించబడింది సమితి అధ్యక్షులు శ్రీ పాటిల్ టి వెంకటస్వామిరెడ్డి శిబిరాన్ని ప్రారంభోత్సవం చేశారు.

కావనపల్లుకు శ్రీ అల్లూరి కృష్ణయ్య అధ్యక్షతన సహకార విషయాలపై ప్రసంగించారు. శ్రీ పెద్దమాన్ సింగ్ (బి. డి. వో) శిబిర నిర్వహణకు కృషి చేశారు

"నిర్బంధ పాడుపు పథకం నుంచి మినహాయించాలి"

గుంటూరులో ఉపాధ్యాయుల సమావేశంలో తీర్మానం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గుంటూరు, ఆగస్టు 2—గుంటూరు జిల్లా టీచర్స్ గిల్డ్ కార్యవర్గం, ఆంధ్రప్రదేశ్ టీచర్స్ యూనియన్ సంయుక్త సమావేశం ఇటీవల ఇక్కడ హిందూ కళాశాల మల్టీ పర్పస్ స్కూల్‌లో రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు శ్రీ ఎం రామతుంద రావు అధ్యక్షతన జరిగింది

ఎయిడెడ్ సెకండరీ స్కూల్ యజమానులకు గ్రాంటులు ప్రతినెలా చెల్లించే విధానాన్ని ఉపసంహరిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల చేసిన నిర్ణయానికి తీవ్ర దోరణి వ్యక్తపరుస్తూ తీర్మానించారు. ఉపాధ్యాయుల క్లిష్ట పరిస్థితిని మేరకు వరకు నివారించే ఈ సందర్భంలో విశాల దృక్పథంతో కార్యరంగానికొనవలసిందిగా సూచించారు.

ప్రభుత్వ కొత్త విధానం ద్వారా ఉత్పన్నమయ్యే సమస్యలను, ఉపాధ్యాయుల ఆందోళనకరస్థితిని ప్రభుత్వ దృష్టికి కొనిపోవడానికి కార్యరంగంలో ముఖ్యమంత్రి, విద్యా, ఆర్థిక మంత్రులు, విద్యా శాఖ డైరెక్టర్‌ల వద్దకు ప్రతినిధివర్గాన్ని పంపడానికి నిర్ణయించారు.

జీవనవ్యయం పెరిగినందున, మద్రాస్, మైసూర్ రాష్ట్రాలలో వలె కరువు భత్యం పునర్వ్యవస్థీకరించాలని ప్రస్తుతం అమలులో వున్న పరి రూపాయల భత్యాన్ని 17 రూపాయల 50 నయాపైసలకు, 20 రూపాయల భత్యాన్ని 30 రూపాయలకు పెంచాలని మరొక తీర్మానం చేశారు.

నిర్బంధ పొదుపు పథకం నుంచి ఉపాధ్యాయులను మినహాయించవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ మరొక తీర్మానం చేశారు.

రాజోలు తాలూకా గ్రామోద్యోగుల సంఘం

రాజోలు, ఆగస్టు 2—రాజోలు తాలూకా గ్రామోద్యోగుల సంఘ అత్యవసర సమావేశం రాజోలులో గ్రామ కాపరి వద్ద చేకూరి శింగరాజు (పొన్నమండ) అధ్యక్షతన జరిగింది. పశ్చిమ గోదావరి జిల్లా సంఘం ప్రదాన కార్యదర్శి శ్రీ దండు బాపిరాజు పథకం ప్రారంభించారు

గ్రామోద్యోగుల వ్యవస్థను మార్చివేసి గ్రామ పంచాయతీలలో చేర్చి తద్వారా కొంత మంది నిర్బంధపని తొలగించడానికి తలపెట్టిన ప్రభుత్వం సంకల్పానికి నుదిర్ఘ చర్చలు జరిపి, యిందు విషయమై రాష్ట్ర, జిల్లా సంఘాలు తీసుకొనే ఎట్టి చర్యలయినా తాలూకా సంఘం ఆమోదించాలని నిర్ణయిస్తూ తీర్మానించారు.

సంఘ కార్యదర్శి శ్రీ మంచికంటి వెంకటకృష్ణారావు వందన సమర్పణ చేశారు.

భద్రాచలంలో వనమహోత్సవం

భద్రాచలం ఆగస్టు 2— ఇక్కడ "వనవాణి" కాలనీలో ఇటీవల వనమహోత్సవం జరిగింది పెక్కుమంది అధికార అనధికార ప్రముఖులు హాజరయ్యారు. మామిడి మొక్కలు జీడి చెట్లు పాతబడినవి. రిప్యూటీ కలెక్టర్ శ్రీ వెంకటరెడ్డి మామిడిచెట్టు నాటి పాంథోత్సవం చేశారు

అవార్ గోదావరి డివిజన్ జిల్లా ఆటవీ శాఖాధికారి శ్రీ టి సి కేశవరావు అహూతులకు స్వాగతంచెప్పారు. చెట్ల ప్రాముఖ్యాన్ని వలువురు వక్కాణించారు. శ్రీ ఎం శ్రీరాములు వందన సమర్పణ చేశారు.

గుంటూరు జిల్లా పోతవరంలో నూనె గానుగలకు జిల్లా చేతి వృత్తుల సంఘాధ్యక్షులు శ్రీ అక్కల కోటయ్య ప్రారంభోత్సవం చేస్తున్న దృశ్యం

పల్లెలు : బస్తీలు

కాకినాడ : స్థానిక రోటరీ క్లబ్ సమావేశం 27వ తేదీన డాక్టర్ కె. రామతుంద్రరావు అధ్యక్షతన జరిగింది. క్లబ్ మాజీ అధ్యక్షుడు, జీవిత భీమా సంస్థ. అసిస్టెంట్ డివిజనల్ మేనేజర్ (కాక్) అయిన శ్రీ వై నారాయణరావు మాట్లాడుతూ సంఘంలో లోపాలు కలిగిస్తూ కృషి కేయాలని చెప్పారు. శ్రీ బి సన్యాసిరావు వందన సమర్పణ చేశారు

• • •

ఇక్కడకు సమీపంలోని సర్పవరంలోని పైడా వారి కోట తూర్పు గోదావరి జిల్లా బాయ్ స్కౌట్స్ అండ్ గైడ్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యాన "గర్ల్ గైడ్" శిబిరం నిర్వహించబడింది స్థానిక సెకండరీ స్కూల్ విద్యార్థినులకు గైడ్స్ పాల్గొన్నారు రాష్ట్ర రిప్యూటీ అధ్యక్షురాలు మిసెస్ శ్రీ సి ఎల్. నారాయణ శిబిరం నిర్వహించారు శ్రీయుతులు టి శేషగిరిరావు, ఉప్పులూరి సర్వేశ్వరరావు సి సుబ్రహ్మణ్యం సింధ పోటీలు నిర్వహించారు. కలెక్టరు సతీమణి శ్రీమతి తుర్రపేపా స్కౌట్ జిల్లా ఎగువ నేతృత్వం కలెక్టర్ డాక్టర్ రాం. కె పేపా బహుమతి వదానం చేశారు

నర్సరావుపేట : స్థానిక టెక్స్‌టైల్స్ వర్కర్స్ అసోసియేషన్ వర్షమ వార్షికోత్సవం గత నెల 28 వ తేదీన శ్రీ కూచెట్టి సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. ప్రారంభాలు అసోసియేషన్ కార్యదర్శి శ్రీ షహజాద్ బాషా సాహెబ్ స్వాగతం చెప్పారు వాగ్దానపత్రం ప్రవేశపెడుతూ యూనియన్ కార్యకలాపాలను సాధించిన విజయాలను వివరించారు. శ్రీ కనపలాయి కాశీ జామాంపు సభలో ప్రసంగిస్తూ వ్యాపారస్థులు ప్రభుత్వ కట్టాలను అర్థం చేసుకోలేకపోతున్నారు ప్రభుత్వానికి విధేయులై వుండవలసి లాభపేక్షతోనే కక్ష, ప్రజాసంక్షేమాలను దృష్టిలో పెట్టుకొని వ్యాపారం కొనసాగించాలని అన్నారు ఐ. ఎం. టి. తమ వదన్యలను అసోసియేషన్ ద్వారా పరిష్కరించుకొనవలసిందిగా కోరారు. కార్యదర్శి ఎం. డి. బాషా సాహెబ్ వందన సమర్పణ చేశారు సభానంతరం అల్పాహార విందు జరిగింది.

నెల్లూరు : నెల్లూరు క్లబ్ సర్వసభ్య సమావేశం గతనెల 28 వ తేదీన జరిగింది 1963-64 వ సంవత్సరానికి ఈ దిగువ కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు: శ్రీయుతులు ఎం. వెంకటేశ్వరరావు (సెటిల్‌మెంట్ ఆఫీసర్ అధ్యక్షుడు) ఎస్. శంకర్ (కార్యదర్శి) ఆర్ ఎల్ రెడ్డి, డి ఎస్. రెడ్డి డాక్టర్ వి సి రెడ్డి, ఆర్. ఎస్. ఠాకర్ (పోలీస్ అసిస్టెంట్ సూపరింటెండెంట్) కె రాజారావు (పబ్లిక్ వర్క్సుశాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్) కార్యవర్గ సభ్యులు.

పీ. వల్లి : గత 5 సంవత్సరాలుగా పీ. వల్లి పబ్లిక్ హైస్కూలులో పైన్సు ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న శ్రీ పల్లపు దశరథరామయ్య మనుమరాలు పబ్లిక్ హైస్కూలుకు బదిలీ అయిన సందర్భంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ జి ఎస్ నారాయణ శర్మ అధ్యక్షతన స్కూలు పైనల్ విద్యార్థులు ఆతనికి హారతి విడుదు ఏర్పాటు చేశారు. బదిలీ అయిన ఉపాధ్యాయుని గుణగణాలను వివరిస్తూ పలువురు విద్యార్థులు మాట్లాడారు.

బాపట్ల : బాపట్ల తాలూకా ఎస్ జి. వోల అసోసియేషన్ హోమ్ శుక్రవారం గుంటూరు జిల్లా కలెక్టర్ శ్రీ ప్రవీణ్‌కుమార్ గత నెల 30వ తేదీన ఇక్కడ తాలూకా కార్యాలయంలో శాఖ స్థాపన చేశారు ముఖ్యఅతిథి కలెక్టర్ శ్రీ కె. భావనారాయణ అధ్యక్షత వహించారు శ్రీ జె భాషా అహూతులకు స్వాగతం చెప్పారు శ్రీ ఎ కోటేశ్వరరావు వందన సమర్పణ చేశారు. కలెక్టరు తదనంతరం అదే ఆవరణలో పంచాయతీ సమితి భవనాల ఎక్స్‌టెన్షన్‌కు శంకుస్థాపన చేశారు. సమితి అధ్యక్షుడు శ్రీ షేక్ మస్తాన్ స్వాగతం చెప్పారు శ్రీ వై శివరామకృష్ణయ్య (బి. డి. వో) వందన సమర్పణ చేశారు.

నందిగామ, ఆగస్టు 2—కృష్ణ శంకరశాస్త్రులు, తిరోపన్నులు, బహుగ్రంథ రచయితలు మహర్షి పద్మశ్రీ శివానంద సరస్వతీ స్వాములవారి నిర్యాణానికి సంతాపం ప్రకటించడానికి స్థానిక భక్తులు గీతాభవనంలో సమావేశమై గాఢసంతాపాన్ని తెలియజేస్తూ తీర్మానించారు.

కేంద్ర ప్రభుత్వం ఔషధాల చట్టంలో చేయనున్న మార్పు

కవిరాజ మోహన్ ప్రకటన

విజయవాడ, ఆగస్టు 2— ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మహా మండలి ప్రధాన కార్యదర్శి శ్రీ కవిరాజ మోహన్ ఇలా ప్రకటనిస్తూ నారు:

"కేంద్ర ప్రభుత్వం వారు 1940లో "ది డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ అక్టు" తయారుచేసి అమలుపరిచారు. ఈ చట్టం ప్రత్యేకంగా ఆయుర్వేద, యూనాని ఔషధాలు గాక మిగతా మందుల తయారుకు వర్తించునని పేర్కొన్నారు. ఇప్పుడు ఆయుర్వేద యూనాని ఔషధాల తొలగింపు మాటను తొలగించి—అనగా అన్నింటికి వర్తించునట్లు సవరించారు.

"ఇదుల్లో ఆయుర్వేద ఔషధాలు తయారు చేసే సాధారణ ఫార్మసీలకు, తమ వైద్య వృత్తికి ఉపకరించునట్లు ఔషధాలు తయారు చేసికొనుటకికి వీలున్న నీడ వుండదు.

ఈ చట్టం భారత దేశంలో వివిధ రాష్ట్రాలకు చెందిన దాదాపు మూడు లక్షలమంది వైద్యులకు వర్తింపగలదు. దేశంలో ఆయుర్వేద సంస్థలు 1908 నుంచి అఖిల భారత ఆయుర్వేద మహా మండలి: 1917. 1918 నుంచి రాష్ట్రీయ సంస్థలు పనిచేస్తున్నవి ఇలాంటి సర్వతోముఖ తీక్షణ కార్యక్రమంగా కేంద్ర ఆరోగ్య మంత్రిగారికి తమ సమస్త కష్టములు నష్టములు చెప్పుకొనవలెను ఆయుర్వేదానికి ధర్మాదికి ఒక ఫార్మకోపియం నిర్ణయించి—ప్రత్యేకంగా చట్టం తీర్చాలు చేయాలని కోరవలెను

"క్రతి ఆయుర్వేద సంస్థ పై తీర్మానాలు చేసి 'మినిస్టర్ ఫర్ హెల్త్' ఇండియన్ యూనియన్, న్యూ ఢిల్లీ. అను చిరునామాకు పంపగోరుతున్నాము."

విజయవాడ డివిజన్ రైల్వే వినియోగదారుల సలహా సంఘం

తుమ్మపూడి, ఆగస్టు 2— విజయవాడ డివిజనల్ రైల్వే వినియోగదారుల సలహా సంఘం సమావేశం శ్వాలో జరగనున్నదని, సమావేశంలో కర్నూలియాంలాగా రైల్వే సేవలను అభివృద్ధి, పరుగుల ఎగుమతి, దిగుమతుల యిబ్బందులు, ప్రయాణీకుల ఆసౌకర్యాలు మొదలగు వివరాలు ఆగస్టు 8 వ తేదీలోగా ఈ క్రింది చిరునామాకు పంపాలని సలహా సంఘం కన్వీనర్ శ్రీ వి. జీవరాయశర్మ తెలియజేస్తున్నారు.

"సూర్య దేవర వి. జీవరాయశర్మ, కన్వీనరు, డివిజనల్ రైల్వే సలహా సంఘం తుమ్మపూడి పోస్టు, గుంటూరు జిల్లా"

వివాహ మహోత్సవాలు

నెల్లూరు, ఆగస్టు 2—నెల్లూరు జిల్లా మెడికల్ ఆఫీసరు శ్రీ గుండవరపు రామకృష్ణారెడ్డి కుమార్తె చి॥ సౌ॥ రజనీ కుమారి లక్ష్మణ శేషనంద వాస్తవ్యులు శ్రీ పల్లా రామరెడ్డిగారి కుమారుడు చి॥ వి. టి. కృష్ణారెడ్డికి నెల్లూరులో ఇటీవల వివాహము జరిపారు. జిల్లా అధికారులు అనేకమంది విచ్చేసి వధూవరులను ఆశీర్వదించారు.

• • •

నెల్లూరుజిల్లా కోవరేటివ్ మార్కెటింగ్ సొసైటి అధ్యక్షులు శ్రీ గువ్వల వెంకటసుబ్బారెడ్డి కుమార్తె చి॥ సౌ॥ భారతి ప్రొద్దుటూరు వాస్తవ్యులు శ్రీ శివుని పుల్లారెడ్డి కుమారుడు చి॥ గురిమూర్తిరెడ్డికి నెల్లూరులో దీపగరంలో వివాహం జరిగింది

నెల్లూరులో 25 వ తేదీ ఒక్కరోజునే ఒకే ముహూర్తానికి దాదాపు 100 పెండ్లిళ్లు జరిగినట్టు తెలుస్తున్నది

• • •

తెనాలి, ఆగస్టు 2— శ్రీ పుతుంబాక శ్రీరాములు (ఋషి వదాంతీ సమితి అధ్యక్షులు) తన శ్రేష్ఠపుత్రిక చిరంజీవి సౌభాగ్యవతి కుమారి బాయి, శ్రీ గుత్తికొండ సుబ్బారావు (తెనాలి) గారి జ్యేష్ఠపుత్రుడు చిరంజీవి కీర్తిశేషులు శ్రీ నారాయణరావు యిచ్చి పెదపాలెంలో వివాహం వైభవంగా జరిపారు.

శ్రీ గాంధీ బాలానంద సంఘం సమావేశం

విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు

విశాఖపట్నం ఆగస్టు 2— విశాఖ గాంధీ కేంద్ర ప్రచార కేంద్రం శ్రీ బి వి ఎస్ సాగరు అధ్యక్షతన శ్రీ గాంధీ బాలానంద సంఘ సమావేశం జరిగింది. శ్రీ బలి సాగర శివరావు పాండవ శేఖరు శ్రీ మ సూర్యనారాయణ పిల్లల సాహిత్యాభివృద్ధికి పత్రికలు పోటీలు ఏర్పాటు చేసిన బాగుండునని చెప్పారు

శ్రీమతి జి కృష్ణవేణి తమ శిష్యబృందం ఎస్. లక్ష్మి, జి వరలక్ష్మి, ఎస్ అచ్యుత కుమారి, ఎస్ నళినీదేవి, ఎస్ వైజయంతి మాల, జి అచ్యుతరావులతో నృత్య నాటికలు ప్రదర్శించివేశారు. వివిధ నాట్యాలతో చెప్పిన సుందరం, వైష్ణవ మహేశ్వరరావు వైష్ణవ, పిశ్వేశ్వరరావులు "మోడర్న్ రామాయణం" "ఎటిక ప్రదర్శి వారు గొడే లక్ష్మీ కుమారి పి నాగేశ్వరరావు, ఇ గోపీనాథ్ జి వరలక్ష్మి, శివకామ కృష్ణ, కారదాదేవి, హేమశంకర్, ఇ కృష్ణవేణి, పి. సీతపి. ఎల్. కాశేశ్వరి, అశోక్, ప్రదీప్, నాట్యకుమారులు దేశభక్తి గేయాలు పాడారు

మణి బి విజయ, కె. సుశీల, జి మంగకేణి, పి. శివజి, ఇ. త్రినాథ్, డి గున్నయ్యాదార్యలు గావ నృత్యాలలో చూపిన ప్రతిభకు అర్థకులు బహుమతులను సంపాదించారు.

"మనదేశమునకు మేలుచేసిన మహోపాయకులు", "దేశ రక్షణకు దేహబలముకన్న బుద్ధిబలము గొప్పది" అను అంశాలపై వ్యాసరచన పోటీ, వక్తృత్వ పోటీ, "దైవ కూటాలు"పై యుద్ధ గేయాల పోటీ మొదలగు పోటీ స్వాతంత్ర్య దినం రోజున జరుపుటకు సభలో నిర్ణయించారు.

ట్రైనింగ్ పరీక్షలలో తెనాలి హిందీ విద్యాలయంముందడుగు

తెనాలి, ఆగస్టు 2— తెనాలి హిందీ ప్రేమికుల మహా విద్యాలయం లో 1962-63 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి జూనియర్ హిందీ పండితుల పరీక్షలో, ట్రైనింగ్ పొందిన 33 విద్యార్థులు ఉత్తీర్ణులైనారు.

ఆకాశవాణి

ఆదివారం, ఆగస్టు 4

(శక 1885 శ్రావణ 13)

విజయవాడ

357.1 మీ. (840 కిలోసైకిళ్లు)

ఉ॥ 6-30 సుప్రభాతం. 6-35 ప్రసార విశేషాలు. 6-45 భక్తిరంజని: ప్రార్థన గీతాలు-లక్ష్మి. రత్నం, విశ్వనాథం, జగన్నాథాచారి. 6-55 సూక్తి ముక్తావళి 7-00 తెలుగులో వార్తలు. 7-15 నేటి విశేషం. 7-20 సంగీత కథలు. 7-30 అమరవాణి (హైదరాబాద్‌నుంచి రిలే). 7-45 త్యాగరాజ కీర్తనల సమన్వయం: డి. సుబలక్ష్మి. 8-00 ఆంధ్రమున వార్తలు. 8-15 దేశభక్తి గేయాలు. 8 30 పాలపెల్లి: పిల్లల కార్యక్రమం మ॥ 12-30 మహేంద్రవాడి బావన్న కాత్తి. 1-00 రంగవల్లి (హైదరాబాదు నుంచి రిలే). 1-50 తెలుగులో వార్తలు. 3-00 శ్రీశైల మాహాత్మ్యం సంగీత నాటిక రూపక: పైడి లక్ష్మయ్య: సమర్పణ: బందా కనకలింగేశ్వరరావు. సా॥ 6-00 స్థానిక వార్తలు. 6-05 ప్రాంతీయ వార్తలు 6-20 గ్రామస్థుల కార్యక్రమం. 7-00 తెలుగులో వార్తలు. 7-15 గ్రామస్థుల కార్యక్రమం. 7-30 వల్లెం పేరినోమయాలు: వయోలిన్, క్రొవ్విడి హనుమంతరావు మృదంగం. 7-45 హైదరాబాద్‌వలె. 8-00 వల్లెం పేరినోమయాలు: వయోలిన్. 8-30 రిల్లీనుంచి రిలే. 8-40 సినీ సంగీతం. 8 55 నేటి విశేషాలు. 9-00 ఆంగ్లమున వార్తలు. 9-45 లలిత సంగీతం: పి సూర్యరావు. 10-00 షేక్ మదీనా హెల్ 10-30 ఆంగ్లంలో వార్తలు. 10-35 వాతావరణ సూచన, జన గణ మన: ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - బి

89.42 మీ. (3,350 కిలోసైకిళ్లు)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 8 00 హైదరాబాద్ ఎ వలె, 8-30 టి టి సీ. మీనాక్షి సుబ్రహ్మణ్యం: వయోలిన్. ఎన్. వి కర్ణ: మృదంగం. మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె. 2-10 శాస్త్రీయ సంగీతం మదురవాణి అయ్యర్ 2 20 హైదరాబాద్ ఎ: లె. సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె 6-20 గ్రామస్థుల కార్యక్రమం, 7-00 తెలుగులో వార్తలు. 7-15 గ్రామస్థుల కార్యక్రమం. 7.30 వాద్యగోష్ఠి: పిలయ విద్వాంసులు. 7-45 చైనా-విన్సు, వేణు: 7-55 విరామ సంగీతం, 8-00 హైదరాబాద్ ఎ వలె. 8-45 లలిత సంగీతం. 8-58 హైదరాబాద్ ఎ వలె, 9 25 విరామ సంగీతం, 9 30 హైదరాబాద్ ఎ వలె 9-45 సంగీతాస్వాదం: వోలేటి వెంకటేశ్వర్లు. 10-30 హైదరాబాద్ ఎ వలె 10-35 వాతావరణ సూచన. జన గణ మన: ప్రసార సమాప్తి.

మద్రాస్ - ఎ

416 - 7 మీ. (720 కిలోసైకిళ్లు)

ఉ॥ 6-45 మంగళగానం, 7-30 చిత్రగానం. 8-15 నాగమ్మ. టి గురురాజప్ప: వయోలిన్, టి. కె వయూరు దేవర్: మృదంగం. ఎన్. ఎల్ సీతారామశాస్త్రి: వేణువు. మ॥ 12 30 కీర్తనమాల. 1-30 గానమంజరి. 1-60 గీతమంజరి. 2-25 జ్ఞానం సుబ్రహ్మణ్యం సా॥ 5 30 ఆంధ్ర సంగీతం. 7-30 కంఠరభాగవతర్ 8 00 ఆంధ్ర సంగీతం. 8-30 రిల్లీనుంచి రిలే. 8-45 రేడియోన్యూస్ రీల్.

రాష్ట్రంలో నాల్గవ యూనివర్సిటీ స్థాపన

ఆత్యయిక పరిస్థితి దృష్ట్యా విరమించినట్టు శాసనమండలిలో విద్యామంత్రి ప్రకటన

వ్యవసాయేతర భూములపై పన్ను విధింపు బిల్లుకు ఆమోదం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఆగస్టు 2—

ఆత్యయిక పరిస్థితి దృష్ట్యా రాష్ట్రంలో నాలుగవ విశ్వవిద్యాలయ సంస్థాపన సంకల్పాన్ని ప్రభుత్వం విరమించిన దని విద్యాశాఖ మంత్రి శ్రీ పి. వి. జి. రాజు నిన్న శాసన మండలిలో తెలిపారు.

శ్రీ వి. ఏ. రాఘవాచారి అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం చెబుతూ, రాష్ట్రంలో ఫెడరల్ లేదా కేంద్ర విశ్వవిద్యాలయాన్ని స్థాపించాలని భారత ప్రభుత్వాన్ని కోరామని చెప్పారు.

శ్రీ ఎన్. రామకృష్ణయ్య అడిగిన ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధానం చెబుతూ జిల్లా స్థాయిలో ఉద్యోగుల సలహా మండలి లను ఏర్పాటు చేసే విషయం రాష్ట్ర సలహా మండలి నియమించిన ఉప సంఘం పరిశీలిస్తున్నదని తెలిపారు.

మాట్ రోడ్డుకు బారు వేయడం పూర్తి అయిన పిదప సింహాచలం కొండపైకి బస్సు సర్వీసును నిర్వహించాలనే ప్రతిపాదన వున్నదని దేవదాయ, ధర్మాదాయశాఖామంత్రిణి శ్రీమతి సదాలక్ష్మి శ్రీ కూర్మాచార్యులు అడిగిన ప్రశ్నకు బదులు చెబుతూ తెలిపారు.

గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలోని ప్రీమెచ్యూర్ వార్డులో పురుషుల చేర్చుకొన్నారా అని శ్రీ టి. ఎస్. రామారావు ప్రశ్నించారు అయితే ఈ సమాధానం యదార్థం కాదని ఆరోగ్య శాఖ మంత్రి చెప్పారు.

ఈ విషయమై దర్యాప్తు జరిపిన పక్షంలో తాను పూర్తి వివరాలను అందజేయగలనని శ్రీ టి. ఎస్. రామారావు పేర్కొన్నారు.

ప్రీ మెచ్యూర్ వార్డులో చేర్చుకొన్న పురుషుడు ఒక మంత్రి బంధువు అనికూడా శ్రీ రామారావు అన్నారు.

సభ్యుడు సమాధానాన్ని అందజేసిన పక్షంలో దానిపై దర్యాప్తు జరపవచ్చునని ముఖ్యమంత్రి చెప్పారు.

వ్యవసాయేతర భూమి పన్ను విధింపు బిల్లుకు ఆమోదం

సాధారణకర్ష అవతరణం వ్యవసాయేతర భూమి పన్ను విధింపు బిల్లును రాష్ట్ర శాసన మండలి నిన్న ఆమోదించింది.

ఈ శాసనమండలి ఉపాధ్యక్షులు శ్రీ జి. ఎస్. రాజు అధ్యక్షత వహించారు.

ఈ బిల్లును శాసనసభకు తిరిగి పంపాలని శ్రీ టి. ఎస్. రామారావు పాయింట్ ఆఫ్ ఆర్డర్‌ను లేవనెత్తారు. ప్రస్తుత బిల్లులో ఎకరాలు, గజాలు అని పేర్కొన్నారని, ఇవి మెట్రిక్ కొలతలలో వుండాలని ఆయన పేర్కొన్నారు.

రెవిన్యూ శాఖ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి ఈ పాయింట్ ఆఫ్ ఆర్డర్‌ను వ్యతిరేకిస్తూ, రెవిన్యూశాఖలో మెట్రిక్ కొలతలను ఇంకా ప్రవేశపెట్టలేదని, కాగా ఎకరాలు, గజాలు అని పేర్కొనడం వరి అయిదేనని అన్నారు.

పాయింట్ ఆఫ్ ఆర్డర్‌ను శాసనమండలి ఉపాధ్యక్షులు తోసివుచ్చారు.

ఈ బిల్లుపై చర్చలో శ్రీయుతులు బి. సదాశివన్, గురువారెడ్డి, నుబ్బా శాస్త్రి, పి. శ్రీరామమూర్తి, కూర్మాచారి వి. పి. రామచారి, రామారావు ప్రభృతులు మాట్లాడారు.

ప్రతిపక్షం ప్రతిపాదించిన 16 సవరణలు వీగిపోయినవి.

ధరవరలు

బులియన్ మార్కెట్

విజయవాడ, ఆగస్టు 2—

వెండి 1 కిలో గ్రా॥	227-00
„ 10 గ్రా॥	2-30

ధాన్యం

కొత్తవి	27-00
అక్కచ్చు బియ్యం 100 కి. తులు	57-5

కొబ్బరికాయలు (1000)

విజయవాడలో కొత్తవి	200-00
పాతవి	225-00
రాజమండ్రిలో కొత్తవి	180-00
పాతవి	205-00
అమలాపురంలో కొత్తవి వెయ్యి	185-00
వండువి	205-00
పాలకొల్లులో కొత్తవి	195-00
పాతవి	210-00

బొంబాయి మార్కెట్

ఆముదం	183.25
పేరుశనగ	235-25
అవిసె గింజలు	87-50
వత్తి గింజలు	99 30

శ్రీ ముళ్లపూడి వెంకటరాయ మెమోరియల్ పాలిటెక్నిక్, తణుకు

ఎస్. ఎం. వి. ఎం. పాలిటెక్నిక్, తణుకులో ఈ దిగువ పేర్కొన్న పదవులకు, 1963-64 సంవత్సరానికి అర్హతలు గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరబడుతున్నవి

పదవుల సంఖ్య	పదవి పేరు	జీతం స్కేల్ మరియు డి. ఏ.	అవసరమయిన కనీస యోగ్యతలు
1.	మెకానికల్ ఇంజనీరింగ్ సెక్షన్ హెడ్ (ఒకపదవి)	600-40-1000 రు. 800+రు. 35 డి.ఎ.	కనీసం రెండవ శ్రేణి బి ఇ.,లో విద్యాబోధన రంగంలో రెండు సంవత్సరాల అనుభవంతో, మొత్తం ఆరు సంవత్సరాల అనుభవంతు తక్కువ కాకుండా వుండాలి.
2.	డిమాన్స్ట్రేటర్స్ (మూడు పదవులు) 1. సివిల్ 2 ఎలెక్ట్రికల్ 3. మెకానికల్	160-10-300 రు. 180+రు. 40 డి.ఎ.	ప్రథమ శ్రేణి డిప్లొమా లు. ఒక సంవత్సరం అనుభవం.
3.	వర్క్‌షాప్ ఇన్‌స్ట్రక్టర్ (ఒకపదవి) పొండ్రీ	125-5-150-7½-180 రు 125+రు. 10 డి.ఎ.	మెట్రిక్యులేషన్‌తో ఐ. టి. ఐ 3 సంవత్సరాల అనుభవం లేక 7 సంవత్సరాలు గుర్తించబడిన ఫ్యాక్టరీలోగాని, లేక పరంలోగాని అనుభవం,
4.	స్కిల్డ్ వర్క్‌మెన్ (నాలుగు పదవులు) 1. కార్పెంటర్ 2. ఫిట్టర్ 3. బ్లాక్ స్మిత్ 4. మెషినిస్ట్	60-80 రు. 60+రు 10 డి ఎ.	డైరెక్టర్ జనరల్, సెంట్రల్ మెంట్, అండ్ ఎంప్లాయిమెంటు లేక గుర్తించబడిన ఇతర అథారిటిచే ప్రదానం చేయబడిన క్రాఫ్ట్‌మన్‌షిప్ సర్టిఫికెట్ 3 సంవత్సరాల అనుభవం.

నోట్: 1. దరఖాస్తులను ప్రిన్సిపాల్, ఎస్ ఎం. వి ఎం. పాలిటెక్నిక్, తణుకులో ఈ దిగువ పేర్కొన్న పదవులకు, పశ్చిమగోదావరి జిల్లా వారికి పంపాలి. దరఖాస్తులు 15-8-63 తేదీ లోపు వారికి అందవలెను. 15-8-63 వ తేదీ పిదప అందిన ఏ దరఖాస్తును పరిశీలించడం జరగదు

2. ప్రత్యేకార్హతలు గల అభ్యర్థులకు హెచ్చు ప్రారంభ వేతనం యివ్వవచ్చు.

3. అభ్యర్థులు తమ స్వంత ఖర్చుతో పిలవబడినప్పుడు స్టాఫ్ సెలెక్షన్ కమిటీ ముందు, తమ అర్హతలు, అనుభవం, మున్నగు వాటికి సంబంధించిన పత్రాలతో హాజరు కావలెను.

ప్రిన్సిపాల్.

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayavada-2, Editor: Narla Venkateswara Rao



అంటువ్యాధుల జాతీయ పరిశోధనా సంస్థకు కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రిణి డాక్టర్ సుశీలా నయ్యర్ ప్రారంభోత్సవం జరిపిన తర్వాత ఆ సంస్థ ఏర్పాటు చేసిన ప్రదర్శనను తిలకిస్తున్న దృశ్యం

నిర్బంధ పాఠ్యాంశంగా సంస్కృత భాష

త్రిభాషా పథకం దృష్ట్యా దీనిని ఆమోదించ జాలమని డాక్టర్ శ్రీమాలి వివరణ

తిరుపతి కేంద్రీయ సంస్కృత విద్యాపీఠం స్నాతకోత్సవంలో కేంద్ర విద్యామంత్రి ప్రసంగం

తిరుపతి, ఆగస్టు 2—

సంస్కృతాన్ని నిర్బంధ పాఠ్యాంశంగా చేయాలనే సంస్కృత విద్యా విషయాల పరిశీలక సంఘంవారి సిఫారసును ప్రభుత్వం ఆమోదించజాలదని కేంద్ర విద్యామంత్రి డాక్టర్ కె. ఎల్. శ్రీమాలి ఇక్కడ తెలియజేశారు.

ప్రభుత్వం త్రిభాషా పథకాన్ని ఆమోదించిన దృష్ట్యా దానికి మరొక భాషను చేర్చడం సాధ్యపడదని ఆయన వివరించారు.

కొన్ని రాజకీయ, సాంఘిక కారణాల వల్ల ఈ విధ్యయం గైకొనబడిందని, సంస్కృతానికి తక్కువ విలువను కట్టడం ఈ నిర్ణయానికి కారణం కాదనికూడా ఆయన చెప్పారు.

కేంద్రీయ సంస్కృత విద్యాపీఠం ప్రథమ స్నాతకోత్సవంలో మంత్రి నిన్న ప్రసంగిస్తూ సంస్కృతాభివృద్ధికి ప్రభుత్వం చేయగల సహాయమంతా చేస్తుందని అన్నారు

ఇతర ఆధునిక భాషలవలె సంస్కృతం సజీవభాష కాదని, అయితే అది మృతభాష కూడా కాదని డాక్టర్ శ్రీమాలి అన్నారు. కాగా, సంస్కృతం తరచడంవల్ల మన ప్రాంతీయ భాష లన్నింటిని మరింతగా అర్థం చేసుకొనవచ్చునని ఆయన అన్నారు.

భారతీయ తత్వశాస్త్రం, చరిత్ర, సంస్కృతులను డాక్టరేట్ కోసం థీసిస్ సమర్పించేవారు సంస్కృత పరిజ్ఞానం కలిగివుండడం అవసరమని, మనదేశంలోని విశ్వవిద్యాలయాలు దీనిపై శ్రద్ధ వహించాలని మంత్రి తెలియజేశారు.

తిరుపతి దేవస్థానం వారి పది లక్షల రూపాయల విరాళంతో ప్రాచ్యభాషా గ్రంథాలయాన్ని ప్రారంభించడం ఉత్తమమని మంత్రి సూచించారు.

విద్యా స్థాయి పడిపోవడానికిగల కారణాలను కనుగొని, అందుకు పరిష్కార మార్గం కనుగొనాలని అఖిల భారత అంతర్విశ్వవిద్యాలయ సంఘ అధ్యక్షులు శ్రీ గోవిందరాజులు నాయుడుతో మంత్రి అన్నారు.

స్వాతంత్ర్యానంతరం కళాశాలలు, విశ్వవిద్యాలయాల పరిస్థితులు మెరుగయ్యాయని పరిశోధనవిశేషాలు యెక్కువ చేయబడ్డాయని, అధ్యాపక వర్గం పరిస్థితులు కూడా మెరుగుచేయబడ్డాయని మంత్రి తెలియజేశారు.

ముఖ్యమైన విద్యా కార్యక్రమాలను, ప్రత్యేకించి సంస్కృతానికి సంబంధించిన వాటిని ప్రభుత్వం కొత కోయదని డాక్టర్ శ్రీమాలి చెప్పారు.

సంస్కృత విద్యాపీఠం అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాల సహాయం చేస్తుందని విద్యాపీఠం అధ్యక్షునికి, సభ్యులకు మంత్రి హామీ ఇచ్చారు.

ఆధునిక, శాస్త్రీయ సంస్కృత బోధనా పద్ధతులు సంస్కృత గ్రంథాల ప్రచురణతో సహా ఈ విద్యాపీఠం ప్రపంచం అన్ని మూలల నుంచి పండితులను ఆకర్షించే విధంగా పెద్ద పరిశోధనా కేంద్రంగా అభివృద్ధి చెందగలదనే ఆశాభావాన్ని మంత్రి వ్యక్తం చేశారు.

స్నాతకోత్సవంలో 28 మంది అభ్యర్థులు డిప్లమా తీసుకొన్నారు.

తిరుపతి దేవస్థానం విరాళం

కేంద్రీయ సంస్కృత విద్యా పీఠానికి తిరుపతి దేవస్థానంవారు పది లక్షల రూపాయల చెక్కును విరాళంగా నిన్న మంత్రికి అందజేశారు.

దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ ఏ అప్పారావు మంత్రికి చెక్కును అందజేస్తూ విద్యాపీఠం భవన నిర్మాణానికి స్థలాన్ని కూడా యివ్వగలమని వాగ్దానం చేశారు.

మంత్రి ఆ చెక్కును విద్యాపీఠం అధ్యక్షులు డాక్టర్ రామచన్‌కు అందజేశారు.

ధాన్యం క్రయ విక్రయాలలో ఒకే పద్ధతి తూకం

సామర్లకోట రైతు కాంగ్రెస్ విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కాకినాడ, ఆగస్టు 2— ధాన్య క్రయ విక్రయాలలో ఒకే పద్ధతి తూకం అమలు పరచవలసిందిగా భీమవరం, జగ్గంగారిపేట, సామర్లకోట రైతు కాంగ్రెస్ ప్రతినిధులు తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్‌కు ఒక వినతి పత్రం సమర్పించారు.

రైస్ మిల్లర్లు, దళారులు, రైతుల వద్దనుంచి ధాన్యం బస్తాకు 76 కిలో గ్రాముల వంతున కొని, వినియోగదారులకు 74 కిలో గ్రాముల వంతున విక్రయిస్తున్నారని ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు. శ్రీయుతులు చందలాడ వీరభద్రరావు ఎస్. వి గోపాల కృష్ణ (యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు) వత్తిపాటి సత్యం, గోలనతిరాజు అప్పారావు రామారావు, సి. హెచ్. గొల్లబాయి ప్రభృతులు వున్న ఈ ప్రతినిధివర్గం జిల్లా భూతత్ సేవక సమాజ్ కార్యదర్శి శ్రీ ఎస్. ఆర్. వై. ప్రసాద్ నాయకత్వాన కలెక్టర్‌ను కలుసుకొన్నారు.

దళారుల దోపిడీనుంచి వ్యవసాయ దారులను పరిరక్షించడానికి త్వరలో కట్టుదిట్టమైన తర్యలు గైకొంటామని కలెక్టర్ వాగ్దానం చేశారు.

ధాన్యం బస్తాకు 75 కిలో గ్రాముల వంతున కొనుగోలుచేసి అదే తూకానికి వినియోగదారులకు విక్రయించే కార్యక్రమాన్ని సామర్లకోట రైతు కాంగ్రెస్ చేబట్టింది. ఇదే పద్ధతి అవలంభించవలసిందిగా రైతులకు కరపత్రాలు పంచిపెట్టారు.

పేరంగి, ఏడిద, మండపాక గ్రామాలలో రైతులు ఇదే పద్ధతి అవలంబిస్తున్నారు మిల్లర్లు రైతుల ప్రతిపాదనలకు అంగీకరించారు.

బస్తాకు 75 కిలోగ్రాముల తూకాన్ని పరిశీలించాలని అసిస్టెంట్ డైరెక్టర్ అనులు చేస్తారు.

బొంబాయిలో లోకమాన్య వర్ధంతి

స్వాతంత్ర్యయోధునికి ప్రజల శ్రద్ధాంజలి

బొంబాయి, ఆగస్టు 2—స్వర్గీయ లోకమాన్య బాలగంగాధర తిలక్ వర్ధంతి మహారాష్ట్రంలో అంతటా నిన్న జరిపారు.

లోకమాన్యుని జన్మస్థలమైన కొంకణ తీరంలోని రత్నగిరిలో ఒక మెమోరియల్ హాల్‌ను, గ్రంథాలయానికి శంకుస్థాపన జరిగింది. 43 ఏండ్ల క్రితం తిలక్ అస్థి విసర్జనం చేయబడిన చౌపతిలో నిన్న మొక్కలు నాటారు. ఆ నాయకునికి శ్రద్ధాంజలి ఘటించిన చిహ్నంగా మహారాష్ట్రంలో అంతటా 43 లక్షల మొక్కలు నాటబడతాయి.

మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎస్. ఎం. కన్నంవార్ నిన్న అస్థి నిమజ్జన ప్రాంతంలో నెలకొల్పబడిన లోకమాన్యుని విగ్రహం సమీపంలో రెండు కొబ్బరి మొక్కలు నాటారు. అక్కడకు సమీపంలో ఒక మెమోరియల్ హాల్, కోట త్వరలో నిర్మింపబడతాయని శ్రీ కన్నంవార్ ప్రకటించారు.

ముఖ్యమంత్రి తరువాత దోంగ్రి జైలుకు వెళ్ళి లోకమాన్యుని చిత్రపటానికి హారం వేశారు.

వివిధ రాజకీయ పార్టీల వారు ఊరేగింపులు జరిపారు. బొంబాయి ప్రదేశ్ కాంగ్రెస్, స్వతంత్ర పార్టీ వారు బహిరంగ సభలు జరిపారు.

సంయుక్త మహారాష్ట్రకై 1956 లో అసువులు బాసిన 105 మంది మృత వీరుల స్మారక చిహ్నం నిన్న లోకమాన్యుని వర్ధంతి సందర్భంలో ఆవిష్కరింపబడింది.

ముఖ్యమంత్రి శ్రీ కన్నంవార్ బొంబాయి ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఏర్పాటుచేసిన ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ లోకమాన్యుని ఆదర్శంగా పెట్టుకోవలసిందిగా ప్రజలను ఉద్బోధించారు. చైనా దురాక్రమణ మూలంగా ఉత్పన్నమయ్యే పరిస్థితుల నెదుర్కొనడానికై ప్రజలు త్యాగాలు చేయడానికి సంసిద్ధంగా వుండాలని శ్రీ కన్నంవార్ ఉద్ఘాటించారు.

మద్యనిషేధ పరిశీలక బృందం

విశాఖపట్నం రాక

విశాఖపట్నం, ఆగస్టు 2—కేంద్ర ప్రభుత్వం శ్రీ ఢేబర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మద్యనిషేధ పరిశీలక బృందంవారు గతనెల 27వ తేదీన ఇక్కడకు వచ్చారు.

27వ తేదీన కలెక్టర్, పోలీస్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్, జిల్లా మద్యనిషేధాధికారి, తూర్పు గోదావరి, విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలకు చెందిన పోలీస్ అధికారులు పరిశీలక బృందం అధ్యక్షులు కలుసుకొన్నారు. మద్యనిషేధానికి సంబంధించిన పలు సమస్యలను చర్చించారు. మద్యనిషేధ కార్యక్రమం అమలు పరచే విషయంలో అధికారుల అభిప్రాయాలను సేకరించారు.

శ్రీ ఢేబర్ మధ్యాహ్నం మద్యనిషేధ శిక్షణ నిచ్చారించే పేజిస్ట్రేటులను కలుసుకొన్నారు. ప్రస్తుత మద్యనిషేధ శిక్షణలోని ఇబ్బందులను తొలగించడానికి వారు కొన్ని సూచనలు చేశారు.

శ్రీ ఢేబర్ పలువురు అధికారులతో కూడా చర్చలు జరిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలోని కల్తీమద్యం తయారు చేయడం, విక్రయాలను గురించి వారు వివరించారు.

శ్రీ ఢేబర్ బృందంవారు 28వ తేదీన అరకులోయ సందర్శించారు. శ్రీ ఢేబర్ గిరిజనులతో త్రాగుడు అలవాట్లను గురించి చర్చించారు. కాపుసారా తయారీని గురించి వారు దాపరికం లేకుండా చెప్పారు. త్రాగుడు వల్ల పడే అనర్థాలను తమ ప్రజలకు వివరించి చెబుతామని గిరిజనుల నాయకులు వాగ్దానం చేశారు.

కొలంబోలో ఏర్పాటుచేసిన భారతీయ వస్త్రాల ప్రదర్శనకు సింహళ వాణిజ్య శాఖ మంత్రి పతిమణి శ్రీమతి మైత్రి పాల సేనానాయక్ ప్రారంభోత్సవం చేశారు.

ప్రకటన

3-8-1963 వ తేదీనుండి దిగువ ఉదహరింపబడినవారు మా "ఆంధ్రజ్యోతి" దినపత్రికను తమ స్వంతబాధ్యతపై విక్రయించుటకు ఏజెంట్లుగా నియమితులైనారు.

శ్రీ అమ్మల రామయ్య-నాగాయలంక - కృష్ణా జిల్లా.

సర్క్యులేషన్ మేనేజరు.

ఆంధ్రజ్యోతి.

కుటుంబ నియంత్రణ

మన సాంఘిక, ఆర్థిక, పారిశ్రామికాభివృద్ధితో ముడిపడిన విషయమని శ్రీ నందా వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 2—

కుటుంబాల సంక్షేమానికేగాక సమాజ శ్రేయస్సుకు, దేశ సంక్షేమానికికూడా కుటుంబ నియంత్రణ చాలా అవసరమని కేంద్ర ప్రణాళికా మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నిన్న ఇక్కడ విశదం చేశారు.

అఖిలభారత కుటుంబ నియంత్రణ గోష్ఠికి హాజరవుతున్న ప్రతినిధుల సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ ఈ కుటుంబ నియంత్రణ జోద్యమం దేశ ఆర్థిక సాంఘిక, పారిశ్రామికాభివృద్ధితో ముడిపడి వున్నదని, దీనిని విడి సమస్యగా పరిగణించడానికి వీలు లేదని అన్నారు.

కుటుంబ నియంత్రణ ప్రజల శ్రేయస్సు కోసమేనన్న విషయాన్ని వారికి నచ్చచెప్పడం ద్వారా ఈ ఉద్యమాన్ని ప్రచారంలోకి తేవచ్చు నన్నారు.

దేశంలో ఇప్పటికున్న ప్రజలకే ఆహారం ఇతర జీవితావసరాలు తగినంతగా లేవని, వారి స్థితిగతులను మెరుగుపర్చడానికి మనం ఇంకా ఎంతో కృషి సాగించవలసి వున్నదని శ్రీ నందా పేర్కొంటూ ఈ జనాభాను ఇప్పటివలెనే మనం హెచ్చించుకుంటూ పోతే పరిస్థితులు మరింత క్షీణింతగల వన్నారు.

ప్రతివారు కుటుంబ నియంత్రణను పాటించాలన్నారు.

పేదవారు మాత్రమేగాక ధనికులకు కూడా ఇది అవసరమన్నారు.

గానుగ నూనె పరిశ్రమకు ప్రోత్సాహం

కేంద్ర ప్రభుత్వం నిర్ణయం

అహమ్మదాబాద్, ఆగస్టు 2 — గానుగ నూనె అమ్మకంపై కిలోగ్రాముకు ఆరు నయాపైసల చొప్పున నిర్మాణ ఇవ్వడానికి ఇండియా ప్రభుత్వం నిశ్చయించింది.

కొన్ని నూనెలపై ఎక్సయిజ్ సుంకాన్ని రద్దుచేయడంవల్ల ఏర్పడిన పరిస్థితులలో నూనె మిల్లుల బోర్డు ఎదుర్కొనడానికిగాను పరిశ్రమకు ప్రోత్సాహ మిచ్చే దృక్పథంతో ఈ నిర్ణయ తీసికొన్నారు

ఇక్కడ ప్రారంభమైన ఖాదీ, గృహ పరిశ్రమల బోర్డు సమావేశానికి అధ్యక్షత వహించిన శ్రీ యు. ఎన్. దేబర్ ఈ విషయాన్ని తెలియజేశారు.

గానుగ నూనె అమ్మకంపై నిర్మాణ జూన్‌నుంచి అమలు పరచాలని ఈ నిర్ణయంలో సూచించగా, జులైనుంచి ఆ నిర్ణయాన్ని అమలుపరచడానికి ఇండియా ప్రభుత్వం నిశ్చయించింది.

దక్షిణాదిరాష్ట్రాలలో చక్కెర ఉత్పత్తి హెచ్చింపు

ఆదివారంనాడు హైదరాబాద్‌లో చర్చలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 2— మద్రాసు, మైసూర్, ఆంధ్రప్రదేశ్‌లలో తక్కెర ఉత్పత్తిని హెచ్చించడానికి తీసుకొనదగు స్వల్పకాలిక కర్యలమగురించి చర్చించడానికై ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులు వచ్చే ఆదివారంనాడు హైదరాబాద్‌లో సమావేశం కావాలని కేంద్ర ఆహార మంత్రి శ్రీ ఎస్ కె పాటిల్ ఆహ్వానించారు.

మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప ప్రస్తుతం హైదరాబాద్‌లోనే వున్నారు.

మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ రేపు ఇక్కడికి రాగలరని భావిస్తున్నారు.

శ్రీ పాటిల్ ఆదివారం నాడు హైదరాబాద్ రాగలరు.

దేశంలో ఉత్పత్తి అయ్యే మొత్తం తక్కెరలో మూడవ వంతు దక్షిణాదిలో ఉత్పత్తి అవుతున్నది.

కొత్తగా తక్కెర ఫాక్టరీలను నెలకొల్పాలని కూడా దక్షిణాది రాష్ట్రాలు సంకల్పించినవి. వాటిలో చాలా భాగం సహకార రంగంలో స్థాపించబడనున్నవి.

మైసూరు రాష్ట్రంలో అయిదు సహకార తక్కెర ఫ్యాక్టరీలకు లైసెన్సుల కోసం దరఖాస్తులు చేయబడినవని శ్రీ నిజలింగప్ప ఒక ఇంటర్వ్యూలో చెప్పారు.

ఆదివారంనాడు ఇక్కడ జరిగే సమావేశ లో తక్కెర ఉత్పత్తిని హెచ్చించడానికి ఫ్యాక్టరీలకు అందజేయదగు సౌకర్యాలను గురించి నిర్ణయిస్తారని తెలుస్తున్నది.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్

కొత్త ఎక్స్‌ప్రెస్ సర్వీసులు

1—8—1963 నుంచి ప్రారంభం

అడ్వర్‌టైజ్‌మెంట్ నెం. [2]

1. విజయవాడ — తిరుపతి (రాత్రి సర్వీసు)

హైదరాబాద్ రాకపోకలకు కనెక్షనులతో

వేళలు

12—30	హైదరాబాద్	14—30
19—30 (రాత్రి)	విజయవాడ *	7—30 (పోక)
20—30 (పోక)		6—15 (రాత్రి)
21—20 (రాత్రి)	గుంటూరు	5—25 (పోక)
21—30 (పోక)		5—15 (రాత్రి)
00—10 (రాత్రి)	ఒంగోలు	2—35 (పోక)
00—40 (పోక)		2—05 (రాత్రి)
3—45 (రాత్రి)	నెల్లూరు	23—00 (పోక)
4—00 (పోక)		22—45 (రాత్రి)
7—15	తిరుపతి	19—30

* హైదరాబాద్ రాకపోకలకు విజయవాడలో ప్రయాణీకులు బస్సు మారవలెను.

బస్సులు చిలకలూరిపేట, సింగరాయకొండ, కావలి, గూడూరు, నాయుడుపేట, శ్రీకాళహస్తివద్ద కూడా ఆగును. * అంతకు క్రితం రోజు త్రూ టిక్కెట్లు హైదరాబాద్‌లో సా. 2—30 గం. వరకు నెల్లూరు, అన్నై పదేశములకు జారీచేయబడును. దిగువ ప్రయాణంలో హైదరాబాదు టిక్కెట్లు తిరుపతి నెల్లూరువద్ద లభించును. * భోజనానికి, ఫలహారములకు విజయవాడవద్ద ఒక గంటసేపు ఆగును. * త్రూ ప్రయాణీకుల సామాను విజయవాడవద్ద కార్పొరేషన్‌చే ఉచితంగా ట్రాన్సిషిమెంటు చేయబడును.

2. హైదరాబాద్ — నరసాపూర్ (రాత్రి సర్వీసు)

(వయా) విజయవాడ, ఏలూరు, తాడేపల్లిగూడెం, తణుకు, పాలకొల్లు.

పోక : హైదరాబాద్	19—00	రాక : నరసాపూర్	7—15
పోక : నరసాపూర్	19—00	రాక : హైదరాబాద్	7—15

3. హైదరాబాద్ — పొన్నూరు

(వయా) నాగార్జునసాగర్, మాచర్ల, నర్సరావుపేట, గుంటూరు

పోక : హైదరాబాద్	10—30	రాక : పొన్నూరు	20—10
పోక : పొన్నూరు	10—00	రాక : హైదరాబాద్	19—40

4. హైదరాబాద్ — బెల్లంపల్లి

(వయా) సిద్దిపేట, కరీంనగర్, లక్సెట్టిపేట, మంచెరియాల్

పోక : హైదరాబాద్	6-00	రాక : బెల్లంపల్లి	14—00
పోక : బెల్లంపల్లి	8—00	రాక : హైదరాబాద్	14—00

5. హైదరాబాద్ — బోధన్

(వయా) సంగారెడ్డి, నిజాంసాగర్

పోక : హైదరాబాద్	15—00	రాక : బోధన్	21—00
పోక : బోధన్	6—00	రాక : హైదరాబాద్	12—00

6. హైదరాబాద్ — మదనూర్

(వయా) సంగారెడ్డి, నిజాంసాగర్

పోక : హైదరాబాద్	13-00	రాక : మదనూర్	18—50
పోక : మదనూర్	5—00	రాక : హైదరాబాద్	10—50

7. హైదరాబాద్ — తెనాలి (రాత్రి సర్వీసు)

(వయా) జగ్గయ్యపేట, విజయవాడ, గుంటూరు

పోక : హైదరాబాద్	21—00	రాక : తెనాలి	6—20
పోక : తెనాలి	20—10	రాక : హైదరాబాద్	5—30

రాత్రిపూట సర్వీసులలో ప్రయాణికులకు మాగ్‌జైనులు సప్లయి చేయబడును.

హైదరాబాద్, విజయవాడ, ఏలూరు, తాడేపల్లిగూడెం, తణుకు, పాలకొల్లు, నరసాపూరు, గుంటూరు, తెనాలి, ఒంగోలువద్ద ఈ పాయింట్లమీద రాత్రిళ్ళ ప్రయాణములకు ముందుగా బుకింగ్ చేసుకొనవచ్చును.